ప్రజాశక్తి

సోమవారం 9 జూన్ 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

సాగరతీరం... జనసంద్రం

- ముగిసిన మసులా బీచ్ ఫెస్టివల్
- నాలుగు రోజుల్లో లక్ష మంది సందర్శన
- ఆకట్టుకున్న క్రీడా పోటీలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- నోరూరించిన ఫుడ్ స్టాళ్లు

బీచ్ ఫెస్టివల్‌కు హాజరైన జనం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్, కలెక్టరేట్ (కృష్ణా)

సాగరతీరం జనసంద్రమైంది. మచిలీపట్నం మంగినపూడి బీచ్‌లో ఈ నెల 5 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించిన మసులా ఫెస్ట్-2025 చివరిరోజు ఆదివారం పర్యాటకులతో కిక్కిరిసిపోయింది. ఉదయం నుండే పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉండటంతో సాయంత్రానికి సాగరతీరం జనసంద్రంగా మారింది. సాయంత్రం ప్రారంభమైన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి. జబర్దస్త్ టీమ్ సునామీ సుధాకర్, నరేష్ తమ స్కిట్లతో నవ్వించారు. అందరి హీరోల పాటలను అభినయించి ప్రేక్షకులతో చప్పట్లు కొట్టించారు. వర్ధమాన సినీ గాయకుడు రామ్ మిరియాల తన పాటలతో ఉర్రూతలూగించారు. ఆపరేషన్ సింధూర్‌పై చేసిన డాన్స్ యువతలో దేశభక్తిని నింపింది. త్రిముఖ సినీ టీమ్ సాంగ్‌ను లాంచ్ చేసి హీరోయిన్ సాహితీ డాన్స్ చేశారు. నాలుగు రోజుల పాటు నిర్వహించిన ఈ ఫెస్ట్‌లో జాతీయ స్థాయి బీచ్ కబడ్డీ, సి కాయకింగ్, వాలీబాల్ వంటి క్రీడల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు స్థానిక క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపాయి. సినీ తారల సాంస్కృతిక కార్యక్రమాలు, ఫుడ్ కోర్టులో వివిధ రకాల వంటకాల రుచులు, హెలీ రైడ్, పారా గ్లైడింగ్, సముద్రంలో బోట్ రైడింగ్ వంటి అమ్యూజ్మెంట్ రైడ్స్ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రోల్డ్ గోల్డ్ నగలు కలంకారి, ఆప్కో చేనేత వస్త్రాలు, కొండపల్లి, లేపాక్షి బొమ్మలు, ప్రపంచ ప్రసిద్ధి చెందిన బందరు లడ్డు, బందరు హల్వా, బాదం పాలు, కాకినాడ ఖాజా, స్మోక్ బిస్కెట్స్, గోదావరి జిల్లాల ప్రత్యేక వంటకాలు తదితర స్టాళ్లు పర్యాటకులను ఆకర్షించాయి. ఈ నాలుగు రోజుల్లో సుమారు పది లక్షల మంది పర్యాటకులు బీచ్ ఫెస్టివల్‌ను సందర్శించినట్లు నిర్వాహకులు పేర్కొంటున్నారు. ఫెస్టివల్‌కి పలువురు రాష్ట్ర మంత్రులు హాజరై తమ అనుభూతులు వ్యక్తం చేశారు. అదే సందర్భంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి, ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర, బీచ్ కబడ్డీ పోటీలు తిలకించి తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

... వార్తలు 5వ పేజీలో

పార్కుల అభివృద్ధికి చర్యలు

- 10 ఎకరాల్లో ఐకానిక్ పార్క్ అభివృద్ధి
- రూ.10 కోట్లతో కాల్వగట్ల సుందరీకరణ
- వివిఎంసి ప్రాజెక్టు డివిజన్-3 ఇన్చార్జి ఇఇ చంద్రశేఖర్

ప్రజాశక్తి - విజయవాడ

విజయవాడ నగరవ్యాప్తంగా ఉన్న పార్కుల్లో గ్రీనరీతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకున్నట్లు విఎంసి ప్రాజెక్టు డివిజన్-3 ఇన్చార్జి ఇఇ, ఇన్చార్జి ఎడిహెచ్ చంద్రశేఖర్ చెప్పారు. నగర సుందరీకరణ (బ్యూటిఫికేషన్)లో భాగంగా బందరు, ఏలూరు, రైవస్ కాల్వల గట్ల పటిష్టత, గ్రీనరీ, సుందరీకరణ పనులు జరుగుతున్నాయన్నారు. పార్కుల అభివృద్ధి, కాల్వ గట్ల సుందరీకరణకు 15వ ఆర్థిక సంఘం, విఎంసి సాధారణ నిధుల నుండి రూ.40 కోట్లు వెచ్చిస్తున్నట్లు వివరించారు. నగర వ్యాప్తంగా 160 పార్కులు ఉన్నాయని, మరికొన్ని ప్రాంతాల్లో స్థానిక డిమాండ్ ఆధారంగా కొత్తవి ఏర్పాటు చేయాల్సి ఉందని అన్నారు. నగర వ్యాప్తంగా ఉన్న పార్కుల్లో చేపట్టిన వివిధ రకాల అభివృద్ధి పనులపై చంద్రశేఖర్ ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్రశ్న: విఎంసి పరిధిలో కమర్షియల్ పార్కులు ఎన్ని ఉన్నాయి? వాటి నిర్వహణ ఎలా ఉంది?

జవాబు: నగర పరిధిలోని రాజీవ్‌గాంధీపార్కు, కె.ఎల్‌రావు పార్కు, రాఘవయ్యపార్కు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పార్కుల్లో ప్రవేశ రుసుం వసూలు చేస్తున్నాం. వీటిల్లో కూడా మౌలిక సదుపాయాలు, గ్రీనరీ, మొక్కల పెంపకం తదితర పనులను ఇంకా చేయాల్సి ఉంది. ఇటీవలే తూర్పు నియోజకవర్గంలోని అక్కినేని పూర్ణచంద్రరావు పార్కును రూ.44 లక్షలతో అభివృద్ధి చేశాం.

ప్రశ్న: కళావిహీనంగా ఉన్న పలు జంక్షన్ల అభివృద్ధికి ఎంత కేటాయింపులు జరిగాయి ?

జవాబు: ఆయా ప్రాంతాల్లోని ముఖ్య కూడళ్ల (జంక్షన్లు) అభివృద్ధికి నిధులు కేటాయింపులు జరిగాయి. పనులు ప్రారంభించాల్సి ఉంది. మొగల్రాజపురం పాలీక్లీనిక్ రోడ్డులోని మధర్‌థెరిస్సా జంక్షకు రూ.10 లక్షలు, రెడ్‌స్కేర్‌కు రూ.10 లక్షలు, పటమట ఎన్‌టిఆర్ సర్కిల్‌కు రూ.20 లక్షలు, సితారా జంక్షన్‌కు రూ.50 లక్షలు నిధులు కేటాయించాము. (మిగతా 2లో)

మాన్యువల్‌గానే బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించాలి

డిఇఒ కార్యాలయాన్ని ముట్టడించిన ఉపాధ్యాయులు

డిఇఒ కార్యాలయాన్ని ముట్టడించిన ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): వెబ్ కౌన్సెలింగ్ వద్దు.. మాన్యువల్ కౌన్సెలింగే ముద్దు... ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ నిర్వహణపై విద్యాశాఖ కమిషనర్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి... లేదంటే ప్రభుత్వంతో తాడోపాడో తేల్చుకుంటాం... అంటూ ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో ఆదివారం వందలాది ఉపాధ్యాయులు విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడించారు. దీంతో పోలీసులు, ఉపాధ్యాయులకు మధ్య కొద్దిసేపు తోపులాట చోటుచేసుకుంది. వెబ్ కౌన్సెలింగ్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ డిఇఒ కార్యాలయం వరకు ఉపాధ్యాయులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. తమ సమస్యను జిల్లా విద్యాశాఖాధికారికి తెలియజేయడానికి కార్యాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించగా అప్పటికే కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద ఉన్న పోలీసులు ఉపాధ్యాయులను లోనికి వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు తోపులాట జరిగింది. పోలీసుల తీరును నిరసిస్తూ ఉపాధ్యాయులు కార్యాలయం ఎదుట బైఠాయించి వెబ్ కౌన్సెలింగ్ రద్దు చేయాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న విద్యాశాఖాధికారి పివిజె రామారావు కార్యాలయానికి చేరుకుని ఉపాధ్యాయులతో చర్చించారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అనంతరం (మిగతా 2లో)

శాతవాహన పరిరక్షణ కమిటీ ఏర్పాటు

... వార్త 6లో

ఎన్‌జి రంగా స్ఫూర్తితో రైతు ఉద్యమాలు

... వార్త 8లో

కొండపల్లి ఛైర్మన్ ఎన్నిక వాయిదా

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :

కొండపల్లి మున్సిపాలిటీకి ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. సోమవారం రోజు జరిగే ఎన్నిక ప్రక్రియలో కేవలం కోర్టు నుండి వచ్చిన సీల్డ్ కవర్లో ఏముందో వివరించే ప్రక్రియ మాత్రమేనని అధికారులు చెబుతున్నారు. కొండపల్లి మున్సిపాలిటీ పాలకవర్గం ఏర్పాటుకు సంబంధించి ఇరు పార్టీలు తమ ఛైర్మన్ అభ్యర్థులను ఎన్నుకున్నారు. ఫలితం సమానంగా ఉండటంతో ఛైర్మన్ ఎన్నిక సీల్డ్ కవర్లో నిక్షిప్తమై ఉంది. అయితే అదే సీల్డ్ కవర్ మళ్లీ ఇప్పుడు రావడం గతంలో ఉన్న ఫలితమే ఉంటుందనే భావన అందరిలో ఉంది. అదే గనక జరిగితే ఇరు పార్టీలు సమాన బలంతో ఉండే అవకాశం లేకపోలేదు. ఇరు పార్టీలు సమాన బలంతో ఉన్న నేపథ్యంలో కోర్టు ఆదేశాల మేరకు టాస్ పడే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అనుకోకుండా వాయిదా పడింది.

కొండపల్లి పురపాలక సంఘానికి పరోక్ష పద్ధతిలో 2021 నవంబరులో ఛైర్ పర్సన్, రెండు వైస్ ఛైర్‌పర్సన్ పదవులకు నిర్వహించిన ఎన్నికలకు సంబంధించిన సీల్డ్ కవర్‌లో నిక్షిప్తమైన ఎన్నికల ఫలితాలను సోమవారం ప్రకటించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశం కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా వేశారు. తదుపరి తేదీని మరలా ప్రకటించనున్నట్లు ఎన్నికల నిర్వహణ అధికారి, విజయవాడ రెవెన్యూ డివిజినల్ అధికారి ఒక ప్రకటనలో తెలిపినట్లుగా కొండపల్లి పురపాలక సంఘం కమిషనర్ బి.రమ్య కీర్తన తెలిపారు. సర్వం సిద్ధమైనా వాయిదా దేనికి సంకేతమనేది చర్చ జరుగుతోంది. ఎన్నికల్లో గెలిచిన కౌన్సిలర్లు మాత్రం ఇంకెన్నాళ్లు వేసి చూడాలి అంటూ నిరాశలో ఉన్నారు. క్యాడర్‌లో క్రమంగా విశ్వాసం సన్నగిల్లిపోతున్న పరిస్థితి ఏర్పడింది.

ప్రతిరోజూ యోగా సాధన చేయాలి : జెసి

ప్రజాశక్తి-విజయవాడ: యోగాను ఒక్క మాసానికే పరిమితం చేయకుండా ప్రజలు ప్రతిరోజూ కొంత సమయాన్ని యోగాసనాలకు కేటాయించి ఆనందమయ జీవితాన్ని సొంతం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. ఆదివారం హరిత బెర్మ్ పార్కులో జిల్లా అధికార యంత్రాంగం, పర్యాటక శాఖ, ఆయుష్ శాఖ, వీఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన యోగాంధ్ర ప్రత్యేక కార్యక్రమంలో జేసీ ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర పాల్గొని యోగాసనాలను అభ్యసించారు. అనంతరం జేసీ ఇలక్కియ మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో యోగాసనాల సాధనతో కొత్త ఉత్సాహం వచ్చిందని.. తాను రోజూ యోగా సాధన చేస్తానని, ప్రజలందరూ తమకు వీలైనంత సమయాన్ని యోగాకు కేటాయించాలని సూచించారు. యోగాసనాలతో ఒక్క శారీరక ఆరోగ్యమే కాకుండా మానసిక ఆరోగ్యమూ సొంతమవుతుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామం, పట్టణాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. ఇదే విధంగా పర్యాటక ప్రాంతాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు, యోగా ఔన్నత్యాన్ని చాటిచెప్పేందుకు జిల్లాలో ఇప్పటికే గాంధీహిల్, పవిత్ర సంగమం పర్యాటక ప్రాంతాల్లోనూ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించాని, ఆదివారం దాదాపు 2 వేల మందితో నదీముఖ పర్యాటక ప్రాంతమైన బెర్మ్ పార్కులో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. బెర్మ్ పార్కును ప్రతిరోజూ చాలామంది పర్యాటకులు సందర్శిస్తారని.. ఇదేవిధంగా ప్రజలు తమకు వీలున్నప్పుడు పార్కును సందర్శించి, ప్రకతిని ఆస్వాదించాలని జేసీ ఇలక్కియ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, శిరీష యోగా అకడమీ విద్యార్థుల ఆర్టిస్టిక్ యోగా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీఎంహెచ్‌వో డా.ఎం.సుహాసిని, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్, ఆయుష్ అధికారులు డా. వి.రాణి, డా. రామతేెహి, డా. రత్నప్రియదర్శిని, యోగా గురు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అవగాహన కల్పించాలి : ధ్యాన్యచంద్ర

ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే సదుద్దేశంతో మొదలుపెట్టిన యోగాంధ్ర కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించే క్రమంలో యోగా వల్ల ప్రజలకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ప్రజలకు అవగాహన కల్పించేటట్టు నిర్వహించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఆదివారం శాఖధిపతులు, స్పెషల్ ఆఫీసర్లు, సిబ్బందితో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. సోమవారం ప్రతి సచివాలయం యోగా దాని వల్ల ప్రజలకు కలిగే ఆరోగ్య ప్రయోగాలు తెలియపరిచే విధంగా ప్రతి సచివాలయం పరిధిలో ర్యాలీ నిర్వహించాలని స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు. ప్రజలను ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ ఈ ర్యాలీని నిర్వహించాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో జోనల్ కమిషనర్లు ర్యాలీ నిర్వహించి ప్రజలకు యోగ వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించాలని అన్నారు. విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో ప్రధాన ర్యాలీ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం కార్పొరేషన్ నుండి బెంజ్ సర్కిల్ వరకు జరగాలని అధికారులను ఆదేశించారు.

నేడు అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి-విజయవాడ: ఈ నెల 9వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. విజయవాడ నగరపాలక సంస్థ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయాల్లో ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

పార్కుల అభివృద్ధికి చర్యలు

చుట్టూ గ్రానైట్, స్టెయిన్‌లెస్‌స్టీల్ పైపులతో రెయిలింగ్, గ్రీనరీతో జంక్షన్లను అందంగా తీర్చిదిద్దుతున్నాము.

ప్రశ్న: డివైడర్ల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలేమిటి ?

జవాబు: ఇప్పటికే నగర పరిధిలోని ప్రధాన డివైడర్లను గుర్తించి గ్రీనరీ, మొక్కలు పెంపకానికి చర్యలు తీసుకుంటున్నాము. వీటికి అంచనాలు తయారు చేసి, అభివృద్ధి చేస్తాం. ప్రధానంగా ప్రస్తుతం విశాలాంధ్ర రోడ్డుకు డివైడర్ ఏర్పాటు చేసి, గ్రీనరీ ఏర్పాటు చేయాల్సి ఉంది. దీనికి రూ. 20 లక్షలు ఖర్చవుతుందని అంచనా.

ప్రశ్న: నగర పరిధిలో కాల్వగట్ల సుందరీకరణ పనులు ఏ స్థాయిలో ఉన్నాయి ? వాటికి నిధుల కేటాయింపు ఎంత జరిగింది?

జవాబు: నగర పరిధిలో గుండా ప్రవహిస్తున్న బందర్, ఏలూరు, రైవస్ కాల్వల గట్లను పటిష్టం చేయాల్సి ఉంది. కాల్వగట్లను విస్తరించి వాకింగ్ ట్రాక్‌తోపాటు గట్లపై గ్రీనరీని అభివృద్ధి చేయాల్సి ఉంది. కాల్వ గట్ల సుందరీకరణకు రూ.10 కోట్లు వెచ్చిస్తున్నాము. ప్రస్తుతం ఫైర్‌స్టేషన్ వద్ద ఉన్న బందరు కాల్వ సుందరీకరణ పనులు జరుగుతున్నాయి.

ప్రశ్న: సింగ్‌నగర్ 'ఐకానిక్' పార్కు పనులు ఎంత వరకు వచ్చాయి? నిధుల పరిస్థితి ఏమిటి?

జవాబు: పదెకరాల విస్తీర్ణంలో ఈ పార్కు ఏర్పాటవుతోంది. రూ.2 కోట్లకుపైగా నిధులు ఖర్చు చేసి గ్రీనరీ, ప్లే ఎక్యుప్‌మెంట్స్ ఏర్పాటు, మట్టితో చదును చేయడం వంటి అభివృద్ధి పనులు జరిగాయి. ఇంకా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి మరో రూ.3 కోట్లకు పైగా నిధులు అవసరం అవుతాయి. ఈ నిధుల మంజూరకు అధికారుల నుంచి అనుమతి తీసుకుంటున్నాం. పార్కులు, డివైడర్లు, జంక్షన్లు, కాల్వ గట్ల సుందరీకరణకు అధ్యధికంగా విఎంసి సాధారణ నిధులను కేటాయించాం.

మాన్యువల్‌గానే బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించాలి

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కెఎ ఉమామహేశ్వరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కనకరావు మాట్లాడుతూ విద్యాశాఖ కమిషనర్ ఉపాధ్యాయ సంఘాల నాయకులతో చర్చలు జరిపినప్పుడు ఎస్‌జిటిలకు సాధారణ పద్ధతిలో బదిలీల కౌన్సెలింగ్ నిర్వహిస్తామని చెప్పారని తీరా సమయం దగ్గరకి వచ్చినప్పుడు వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించడానికి ఆదేశాలు ఇచ్చారని, దీని వల్ల ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. వెబ్ కౌన్సెలింగ్ నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు ఎవరూ వెబ్ ఆప్షన్‌లో పెట్టవద్దని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌పి మనోహర్ కుమార్, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు షౌకత్ హుస్సేన్, ఎ.సుందరయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు జె.లెనిన్ బాబు, ఎపిటిఎఫ్ బి.లంకేష్, ఎస్‌టియు నాయకులు చంద్రశేఖర్, పి.ఇమ్మానుయేల్, ఏపీటిఎఫ్ 257 ఎ.సుబ్రహ్మణ్యం, సాంబశివరావు, రాధిక, ఎస్‌కె ఖాసీమ్, ఇవి రామారావు, ఏపీటిఎఫ్ 1938 కె.శేషగిరి, తమ్ము నాగరాజు, ఎపిటిటిఎఎ అస్లాం, సదారత్, పిఆర్‌టియు పి.శ్రీనివాసరావు, డిపిఆర్‌టియు ఎన్.రాంబాబు, జి.పెరుమాళ్ళు, బిటిఎటి సూరిబాబు, ఎంటిఎ అబ్బాస్ పాల్గొన్నారు.

ముగిసిన అంకినీడు ప్రసాద్ అంత్యక్రియలు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: మచిలీపట్నం రూరల్ మండలం శివగంగలో చల్లపల్లి జమిందారు కుమారుడు, మాజీ ఎంపి యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ బహద్దూర్ అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో ఆదివారం ముగిశాయి. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఏపీఎస్‌ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ల బుల్లయ్య, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, కొనకళ్ల కిరణ్ గణపతి, కొనకళ్ల చైతన్య గణపతి తదితరులు అంతిమయాత్రలో పాల్గొన్నారు. అంకినీడు ప్రసాద్ కుమారులు రామేశ్వర ప్రసాద్, హరీశ్వర ప్రసాద్‌లను టిడిపి నాయకురాలు నన్నపనేని రాజకుమారి, కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తదితరులు పరామర్శించారు.

టూరిజం హబ్‌గా మంగినపూడి బీచ్

మంత్రి అనగాని సత్యప్రసాద్

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం మంగినపూడి బీచ్‌ను టూరిజం హబ్ గా తయారు చేసేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఆదివారం మసుల ఫెస్ట్‌లో పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎప్పుడూ ఎక్కడ ఇలాంటి వేడుక నిర్వహించిన దాఖలాలు లేవన్నారు.గత ప్రభుత్వం హయాంలో పులికాట్ లో ఫ్లెమింగో ఫెస్టివల్, మంగినపూడిలో మసులా బీచ్ పండుగను పట్టించుకోలేదన్నారు. మన ప్రభుత్వం వచ్చాకే ఈ రెండు ఫంక్షన్స్ ఘనంగా నిర్వహించామన్నారు. గత ప్రభుత్వం చేతగానితనం వల్ల పెట్టుబడిదారులే కాదు పక్షులు, పర్యాటకులు కూడా పారిపోయాయని విమర్శించారు. మన ప్రాంతంలో టూరిజంను అభివద్ధి చేయవలసిన అవసరం ఉందన్నారు.అంతర్జాతీయ కబడ్డీ, వాలీబాల్ లు ఈ ప్రాంతంలో జరిపిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం మంచి సంకల్పంతో మంత్రి రవీంద్ర చేసిన ప్రయత్నాన్ని మీరంతా గ్రాండ్ సక్సెస్ చేశారన్నారు.అందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.నా చివరి రక్తపు బొట్టు వరకు బందరు కోసం శ్రమిస్తా అని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.మచిలీపట్నంలో ఇలాంటి జన సునామీ చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది దేశంలో ఏ బీచ్ లో కూడా ఇలాంటి ఫెస్ట్ జరగలేదన్నారు.ఇలాంటి కార్యక్రమం విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలన్నారు. బందరు పర్యాటక అవకాశాలను ప్రపంచానికి చాటి

చెప్పడమే నా లక్ష్యం అన్నారు.. రేపల్లె మచిలీపట్నం రైల్వే మార్గం పూర్తి చేస్తే ఈ ప్రాంతం అభివద్ధి మరింత వేగవంతం అవుతుందన్నారు. 2014-19 మధ్య బందరులో ఉన్న పర్యాటక అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని అనుకున్నాం.సింగపూర్, దుబాయ్ లాంటి దేశాలకు పర్యాటకమే ఆదారమన్నారు. మన రాష్ట్రంలో కూడా అద్భుతమైన అవకాశాలున్నాయన్నారు.పోరాటంతో సాధించుకున్న పోర్టును జూన్ 2026 నాటికి పూర్తి చేస్తామన్నారు. పల్లెతుమ్మలపాలెంలో క్రిటికల్ మినరల్ పార్కును ఏర్పాటు చేస్తామన్నారు.తద్వారా ఇక్కడి నుండి వ్యాపార అవకాశాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ బందరు అభివద్ధి కి ఎంతో కాలంగా పని చేస్తున్నామన్నారు బీచ్ కళకళలాడే విధంగా చేయాలని కోరిక సాధించే వరకు కషి చేస్తామన్నారు మంత్రి కొల్లు రవీంద్ర యిఔషి, ముఖ్యమంత్రి సహకారంతో పోర్టు నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బండి రామకృష్ణ, వీరంకి గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE :: MACHILIPATNAM
E.P. No. 819 /2024 in Arbitration Claim No. 464/2021
Between:
M/s SHRIRAM FINANCE LIMITED, Formerly Known as SHRIRAM CITY UNION FINANCE Ltd , Machilipatnam Branch. Rep. by its Chief Business Manager, Danaboina Srinivasa Rao, S/o. Nagabhushanam --- DHR
AND
Mohammad Shareef and 2 others --- Jdr's
To,
JDR No.1
Mohammad Shareef, S/o. Shareef, Muslim, aged about 44 Years, R/o. D.No. 1-52-11, Gothulo Millu, Pedana, Krishna Dist- 521366 Ph No. 9848072172 .
Please take notice that the above E.P. had filed for recovery of E.P. amount and the Hon'ble court ordered R.22 Notice to you and posted the E.P. to 16.06.2025 for your appearance. So you are hereby requested to appear before the above Hon'ble court on 16.06.2025 at 10.30 A.M., in person or through your advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Hon'ble Court)
K. Srinivasa Rao, Advocates
Machilipatnam
9440518900

బ్యాంక్ అధికారుల వేధింపులు తాళలేక వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-మోపిదేవి : ప్రైవేట్ బ్యాంకు నుంచి రుణం తీసుకుని తిరిగి చెల్లించే క్రమంలో బ్యాంకు సిబ్బంది వేధింపులు ఎక్కువ అవ్వడంతో బాధితుడు ఆత్మహత్యయత్నం చేసుకున్న ఘటన మోపిదేవి మండలంలో చోటు చేసుకుంది. మోపిదేవి మండలం ఉత్తర చిరువోలులంక గ్రామానికి చెందిన విశ్వనాధపల్లి వెంకట నారాయణ బ్యాంకు వారి వేధింపులు ఎక్కువై శనివారం రాత్రి ఇంటి వద్ద పురుగుమందు తాగి ఆత్మహత్య యత్నంకు పాల్పడగా కుటుంబ సభ్యులు అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశా లకు తరలించారు. వైద్యులుచికిత్స అందిస్తున్నారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం నారాయణ తన ఇంటిని తనఖా పెట్టి మచిలీపట్నంలోని ఒక ప్రైవేట్ బ్యాంక్ నుంచి నాలుగు లక్షల రూపాయలు అప్పు తీసుకున్నాడు. అప్పు తీసుకునేటప్పుడు తనకా రిజిస్ట్రేషన్ ఖర్చులకు గాని డాక్యుమెంటేషన్ చార్జీలకు గాని రూ. 1,30,000 మినహాయించుకొని రూ. 2,70,000 నారాయణ ఖాతా జమ చేశారు. రుణం తీసుకున్న నారాయణ ప్రతినెల వాయిదాలు చెల్లిస్తున్నా 8 నెలల గడిచేసరికి అసలు రుణాన్ని రెట్టింపుగా బ్యాంక్ అధికారులు చూపిస్తున్నారని బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేసింది. శనివారం రాత్రి బ్యాంక్ సిబ్బంది ఇంటికి వచ్చి ఇప్పటికి మూడు నెలలు వాయిదాలు పెండింగ్లో ఉన్నాయి తెల్లరపాటికి కట్టకపోతే ఎల్లుండి డిఆర్ఏ పార్టీ వాళేకల వ,ఇక, ఇంటికి తాళం వేసి గ్రామంలో టాంటాం వేసి అప్పు ఎగవేత దారుడిగా ప్రకటిస్తారని హెచ్చరించారు. దీంతో దిక్కు తోచని వెంకటనారాయణ సర్ఫ్ నీళ్లల్లో పురుగుమందు కలుపుకుని తాగినట్లు తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. బాధితుడు నారాయణ తండ్రి వేణు ఫిర్యాదు మేరకు మోపిదేవి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఉత్తర చిరువోలు లంక సర్పంచ్ చింత శ్రీనివాసరావు మాజీ ఎంపీటీసీ సభ్యులు కొక్కిలిగడ్డ శ్రీమన్నారాయణ తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వెంకటనారాయణ

తాతారావు మృతికి సంతాపం

ప్రజాశక్తి-పమిడిముక్కల : పమిడిముక్కల మండలం వీరంకిలాకు గ్రామానికి చెందిన టిడిపి క్లస్టర్ హెడ్ బోలెం లక్ష్మీ నారాయణ (తాతారావు) ఆదివారం మృతిచెందారు. పామర్రు ఎంఎల్ఎ వర్ల కుమార్ రాజా తాతారావు మృతదేహాన్ని సంద ర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తెలుగుదేశం పార్టీకి తాతారావు అందించిన సేవలు మరువరానివని ఎంఎల్ఎ కొనియాడారు. గ్రామ సర్పంచ్ ముల్లపూడి సునీత, పమిడిముక్కల డివిజన్ నీటి సంఘం అధ్యక్షులు నాదెండ్ల సుబ్రహ్మణ్యం, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, జక్క శ్రీనివాసరావు, లింగం లేని రామారావు, గంటా సురేష్, తోడేటి ముత్తయ్య తదితరులు సంతాపం తెలిపారు.

లక్ష్మీ నారాయణ (ఫైల్)

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

'చలో మంగళగిరి' జయప్రదం చేయాలని కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-మొవ్వ: రాష్ట్రంలో కౌలు దారులకు అన్నదాత సుఖీభవ 20 వేల రూపాయలు ఇవ్వాలని, భూ యజమాని సంతకం లేకుండా గ్రామ సభ ద్వారా కౌలు కార్డులు ఇవ్వాలని, వాస్తవ సాగు దారుల లో కౌలుదారులుగ పేరు చేర్చాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 11 వ తేదీన మంగళగిరిలో ఉన్న రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మొవ్వ మండలం కాజ సెంటర్లో ఆదివారం సాయంత్రం కరపత్రాల ఆవిష్కరించారు. కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు, కాజ కౌలు రైతులు కొడాలి కరుణాకర్, మట్టా జాన్, ఇంటూరు జైపాల్, ఎల్లమల్లి సురేంద్ర, జి నాగయ్య మట్ట సామేరు, మట్ట నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం : ప్రముఖ న్యాయవాది అమర్తల సోమేశ్వర రావు పుట్టిన రోజు సందర్భంగా వారి అభిమానులు గన్నవరం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి పళ్ళు పంచారు. ఈ సందర్భంగా రోగులు, వారి బంధువులు సోమేశ్వర రావు ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది విమల్ కుమార్, అరుంధతి మహిళా సంఘం అధ్యక్షురాలు కొమ్మని కవిత, దాసరి వినయ్ కుమార్, దాసరి పావని, దాసరి శ్రీనివాస రావు, బాబీ తదితరులు పాల్గొన్నారు. పలువురు పెద్దలు, శ్రేయోభాషులు సోమేశ్వర రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సేవలో సినీనటుడు సత్యప్రకాష్

ప్రజాశక్తి మోపిదేవి : మోపిదేవి గ్రామంలో భక్తుల చేత విశేష పూజలు అందుకుంటున్న శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ఆదివారం దక్షిణ భారత సినీ నటుడు సత్యప్రకాష్ దర్శించుకున్నారు. వీరిని ఆలయ మర్యాదలతో శ్రీరామ వరప్రసాదరావు ఘనంగా సత్కరించి, ప్రసాదాలను అందజేసి, శ్రీ స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఆలయ ఉప పర్యవేక్షణ అధికారి బొప్పన సత్యనారాయణ బర్మా ప్రసాదు సిబ్బంది పాల్గొన్నారు

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆదాయం పది లక్షలు

మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయానికి భక్తుల నుంచి విశేష ఆదరణ లభిస్తుంది. ఆదివారం ఒక్కరోజులోనే పది లక్షల 25వేల 530 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ సంయుక్త కమిషనర్ కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీ రామ ప్రసాద్ తెలిపారు. సుమారు 11 వేల మంది మంది భక్తులు ఆదివారం స్వామిని దర్శించుకున్నారు.

సత్యప్రకాష్‌కు జ్ఞాపిక అందిస్తున్న ఆలయ అధికారులు

ఎంఎల్ఎ మాగంటి గోపినాథ్ మృతితో దివిసీమలో విషాదం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో కష్ణాజిల్లాలోని దివిసీమలో విషాదం అలుముకుంది. గోపీనాథ్ తల్లిదండ్రులు కష్ణమూర్తి, కుమారమ్మ దంపతులు. గోపినాథ్ తల్లి కుమారమ్మ పుట్టిన ఊరు హరిపురం కాగా ఆ గ్రామంలో చెరువు గట్టున అష్టాక్షరి రామాలయం నిర్మాణం చేసి నేటికీ కుమారమ్మ ధర్మకర్తగా వ్యవహరిస్తున్నారు. గోపీనాథ్ మరణ వార్తతో హరిపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఉచిత మధుమేహ వైద్య శిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనంలో ఉచిత మధుమేహవ్యాధి వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. లయన్ నర్రా గంగాధరరావు, వల్లభనేని రామకష్ణ, కొసరాజు బాపయ్యచౌదరి ల ఆర్థిక సహకారం తో మూల్పూరి సుధాకర్ పర్యవేక్షణలో ఈ శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ గవిరినేని రజని 80 మంది మధుమేహ వ్యాధి బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ నిమ్మగడ్డ శశికళ, లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వైపిసి ప్రసాద్ లయన్స్ క్లబ్ సభ్యులు జంగం మోహనరావు, సూరపనేని పరంధామయ్య, చాపరాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

పలు అభివృద్ధి పనులు పరిశీలించిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి - నాగాయలంక : జల క్రీడల శిక్షణ కేంద్ర నిర్మాణ లక్ష్యం నెరవేరుతోందని ఏపీ అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్, అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ నాగాయలంకలో అభివద్ధి పనులను పరిశీలించారు.కష్ణానది తీరంలో ఎమ్మెల్యే కషితో ఈ ఏడాది మార్చ్ 11వ తేదీ పునఃప్రారంభమైన వాటర్ స్పోర్ట్స్ అకాడమీ భవన నిర్మాణ పనుల పురోగతిని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పరిశీలించారు. పంచాయతీరాజ్ శాఖ డీఈఈ పగడాల సురేష్ బాబు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం నాగాయలంకలో వసతి గహాలు పరిశీలించారు. రూ.15.50 లక్షలతో బీసీ బాలికల వసతి గహంలో చేపట్టిన అభివద్ధి పనులు, రూ.7.60 లక్షలతో సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గహంలో చేపట్టిన అభివద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు.

మహిళలను కించపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని నిరసన

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ నియోజకవర్గ మహిళల ఆధ్వర్యంలో ఆదివారం అమరావతి మహిళలను కించపరిచే విధంగా డిబేట్‌లో వ్యాఖ్యలు చేసిన కొమ్మినేని శ్రీనివాస్, కష్ణంరాజు సాక్షి యాజమాన్యంపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ సుధారాణి, గొర్ల శ్రీలక్ష్మి, పొట్లూరి రమాదేవి, మాదల సునీత, వీరమాచినేని శైలజ పాల్గొన్నారు.

కొండలమ్మను దర్శించుకున్న యాత్రికులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారిని ఆదివారం అధిక సంఖ్యలో యాత్రి కులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. సుమారు 25 వేల మంది యాత్రికులు అమ్మవారిని దర్శించుకొని పాల పొంగళ్ళు సమర్పించి వారి వారి మొక్కుబడులను తీర్చుకున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. దర్శనానికి విచ్చేసిన భక్తులకు మజ్జిగ, తాగునీరు యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే దేవస్థానం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గుడ్లవల్లేరు ఎస్సై ఎన్ వి.వి సత్యనారాయణ, వారి సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

ఆలయంలో నూతన దంపతులు

యోగాతో ఆరోగ్యం, మానసిక ప్రశాంతత

ప్రజాశక్తి-ఉయ్యూరు : యోగభ్యాసన ద్వారా ఆరోగ్యం, మానసిక ప్రశాంతత లభిస్తుందని యోగా గురువులు జి.కష్ణ, డి.రాధాకష్ణ అన్నారు. యోగాంధ్రలో భాగంగా ఉయ్యూరు నగరపంచాయతీ ఆధ్వర్యంలో ఆదివారం ఏజీఅంర్ఎస్ఎస్ కళాశాల మైదానంలో యోగాభ్యాసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వయోవద్ధులకు మెడిటేషన్, ప్రాణాయామం, ఇతర ఆసనాలు చేయించారు. ప్రతిరోజు యోగాకు కొంత సమయం కేటాయించ డం దైనందిన కార్యక్రమంలో ఆలవాటుగా చేసుకోవాలన్నారు. నగరపంచాయతీ కమిష నర్ పి.వెంకటేశ్వరరావు, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ ఉషారాణి, యోగా ఇన్స్పెక్టర్ ఎస్. కన్యాకుమారి, ఎం. శ్రీనివాసరావు, కాళిదాస్, శివ, శ్రీనివాసరావు, కుటుంబరాజు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సాంబశివరావు, రాంబాబు, తిరుమలరావు, రాము తదితరు లు పాల్గొన్నారు.

బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - విస్సన్నపేట : విసన్నపేట శివారులో అక్రమంగా ట్రాక్టర్లో తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని ఆదివారం విస్సన్నపేట అధికారులు పట్టుకున్నారు. ఎ.కొండూరు మండలం రేపుడి గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర రైస్ మిల్ నుంచి పిడిఎస్ బియ్యం, మొక్కజొన్న కలిపి మూటలుగా కుట్టి నూజివీడు పట్టణంలోని కోళ్ల ఫారాలకు ట్రాక్టర్ ద్వారా తరలిస్తుండగా మార్గం మధ్యలో విస్సన్నపేట అంబేద్కర్ సెంటర్‌లో 52 బస్తాలు 26.00 క్వింటాళ్లు పిడిఎస్ బియ్యం విస్సన్నపేట ఎస్ఐ సివిల్ సప్లైస్ డిటి పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యం భద్రత నిమిత్తం విస్సన్నపేటలోని షాప్ నెంబర్ 6 బోనం శ్రీనివాసరావుకు అప్పగించారు.

కరపత్రాలు పంచుతున్న నేతలు

కరపత్రాలు పంపిణీ

విజయవాడ : డివిజన్లో ఇళ్ల రిజిస్ట్రేషన్ జిఒ 107 వచ్చిందని స్థానిక సచివాలయంలో నమోదు ప్రక్రియ నిర్వహిస్తున్నారని సిపిఎం నాయకులు తెలిపారు. అనేక పోరాటాల ఫలితంగా పాల్గొన్న స్థానిక ప్రజలకు అభినందనలు తెలుపుతూ ఆదివారం ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. మలేరియా ఆసుపత్రి రోడ్డు రాము గారి కొట్టు రోడ్డు అబ్దుల్ గఫార్ రోడ్డు తదితర ప్రాంతాల్లో ప్రజలను కలిశారు. వారిలో సిపిఎం తూర్పు సిటీ కార్యదర్శి వర్గ సభ్యులు బత్తుల చిన్నారావు, స్థానిక శాఖ కార్యదర్శి వాజ శ్రీనివాసరావు బెల్లంకొండ నాగూర్ కె శ్రీనివాసరావు కొమ్మూరి ఆనంద్ ఎస్.బాపనయ్య తదితరులు పాల్గొన్నారు

చేప మందు పంపిణీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మృగశిర కార్తె సందర్భంగా ఆస్తమాకు సంబంధించి దగ్గు, ఆయాసం, పిల్లికూతలు ఉన్న ఆస్తమా రోగులకు కొండపల్లిలోని ఆరు పంపులు సెంటర్ వద్ద ఉచితంగా చేప మందును పంపిణీ చేశారు. గత 75 సంవత్సరాల పైబడి కొండపల్లిలో ఆస్తమా రోగులకు జనాబ్ హాజీ హకీం మహమ్మద్ యూసుఫ్ అలీ చేప ముందు పంపిణీ చేసేవారు. 1996 లో ఆయన మృతిచెందడంతో ఆయన జ్ఞాపకార్థం మనుమలు మహమ్మద్ మసూద్ అలీ జిన్నా, మహమ్మద్ మహమూద్ అలీ, ప్రతి సంవత్సరం మృగశిర కార్తె ప్రవేశం రోజున చేప మందు పంపిణీ చేస్తున్నారు. చేప మందును కృష్ణ, జిల్లా, గుంటూరు ప్రకాశం, తెలంగాణలోని ఖమ్మం సూర్యాపేట జిల్లాల నుండి అనేకమంది రోగులు వచ్చి చేప మందును వేయించుకున్నారు. చేప మందును వేయించుకున్నవారు జున్నుపాలు, వాలగ చేప, బూడిద గుమ్మడికాయ, వంకాయ, గోంగూర వంటి వాటిని దీర్ఘకాలం వాడకూడదని తెలిపారు. చేప ముందు వేయించుకున్న వారు మూడుసార్లు క్రమం తప్పకుండా వేయించుకోవాలని తెలిపారు.

చేపమందు వేయించుకుంటున్న వ్యక్తి

టిడ్కో గృహ సముదాయాల పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : పాలకులు మారుతున్నారే గాని పేదల చిరకాల స్వప్నం నెరవేరడం లేదని సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు మండిపడ్డారు. ఆదివారం నగర శివారులోని జక్కంపూడి ప్రాంతంలో నిర్మించిన టిడ్కో గృహ సముదయాలను సిపిఎం బృందంతో కలిసి సత్యబాబు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2017లో నిర్మాణం చేపట్టిన టిడ్కో గృహాలను పోదేందుందుకు అర్హులైన లబ్ధిదారులు అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి ప్రభుత్వానికి డీడీలు కట్టి ఏడేళ్లు గడిచాయని గుర్తు చేశారు. కానీ ప్రభుత్వాలు మారుతున్నాయే గాని నేటికీ పేదలకు పక్కా ఇల్లు ఇవ్వలేదని ధ్వజ మొత్తారు. పేదలకు గృహాలు మంజూరు చేయకుండా ఇంకెంతకాలం మోసగిస్తారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన ప్రశ్నించారు. 12,000 మంది లబ్ధిదారులు టిడ్కో ఇళ్ల కోసం డీడీలు చెల్లిస్తే సగం మందికి కోత వేయడం గత ప్రభుత్వం చేసిన తప్పిదమన్నారు. ఈ అన్యాయాన్ని ఈ కూటమి ప్రభుత్వం సరిదిద్దాలని కోరారు. ఫిబ్రవరి 2025లో జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో సిపిఎం పక్షాన టిడ్కో ఇల్లు లబ్ధిదారులకు ఎప్పటికీ అందిస్తారని వేసిన ప్రశ్నకు సమాధానంగా 2025 మే నాటికి సుమారుగా 2,250 మంది లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లలో మౌలిక సదుపాయాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగిస్తామని రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారని వెల్లడించారు. ఈ 13న జరగబోవు నగరపాలక సర్వసభ్య కౌన్సిల్ సమావేశంలో ఈ అంశాలను పాలకుల దృష్టికి తీసుకువెళ్ళి ప్రశ్నిస్తామని తెలిపారు. లబ్ధిదారులను ఐక్యం చేసి త్వరలో టిడ్కో ఇళ్ల గృహప్రవేశాలకు కదిలివస్తామని హెచ్చరించారు. ఈ పర్యటనలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఇవి నారాయణ, నగర కమిటీ సభ్యులు ఎస్.సుబ్బారెడ్డి, ఎండి మస్తాన్, వి.శ్రీను, టిడ్కో ఇళ్ల బాధితులు దుర్గారావు, రవణమ్మ, లక్ష్మణ, తదితరులు పాల్గొన్నారు.

కేశ ఖండనశాల, దుకాణాలు పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : శ్రీ కనకదుర్గమ్మ వారి సన్నిధికి వచ్చే యాత్రికులు తిరిగి వెళ్ళేటప్పుడు వ్యక్తం చేసే సంతృప్తి సిబ్బంది పనితీరుకు కొలమానం అని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.కె.శీనానాయక్ అన్నారు. ఆదివారం దుర్గాఘాట్ నుండి ఇఒ కాలినడకన అన్ని దుకాణాలు, కౌంటర్లు, కేశ ఖండన శాల, టికెట్ కౌంటర్లు పరిశీలించారు. అనంతరం అమ్మవారి పాత మెట్లు గుండా కొండ మీదకు చేరి శివాలయానికి వెళ్లి అభివృద్ధి పనులు పరిశీలించారు. ఈ క్రమంలో దుర్గాఘాట్‌లో హాకర్లు ఎంతమంది? స్థల విస్తీర్ణం ఏ ప్రాతిపదికన కేటాయించారని దేవస్థాన ఇఒ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. యాత్రికులకు నడిచే దారికూడా లేకుండా దుకాణాలు విస్తరిస్తే చేస్తున్నారని అక్కడి ఆలయ సిబ్బందిని ప్రశ్నించారు. అమ్మవారి దర్శనం, ప్రసాదం కన్నా ముందు భక్తులు ప్రాధాన్యత ఇచ్చే కేశ ఖండనశాలలో ప్రశాంతంగా తలనీలాలు సమర్పణ, దుర్గాఘాట్‌లో పవిత్ర వాతావరణంలో నదీస్నానం ఆచరించిస్తే భక్తులు పాజిటివ్ ఎనర్జీతో ఇంద్రకీలాద్రికి చేరుకొని జగన్మాతను సంతృప్తిగా దర్శనం చేసుకుంటారన్నారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేసిన భక్తజనం సంతృప్తిగా తిరిగి వెళ్ళడానికి ఆలయ ఉద్యోగులు అందించే సేవలు కొలమానంగా నిలుస్తాయని ఇఒ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా దాదాపు 10శాతం యాత్రికులతో ప్రతి రోజు మాట్లాడి, అభిప్రాయం తెలుసుకుంటుంటే, ఇక్కడ

సిబ్బందితో మాట్లాడుతున్న ఇఒ శీనా నాయక్

పరిస్థితి తేటతెల్లం అవుతుందని, ప్రతీ ఒక్కరూ బాధ్యతగా పని చేయాలన్నారు. ఉద్యోగులు కార్యాలయంలో కాకుండా 85 శాతం సమయం యాత్రికుల మధ్యన ఉండి, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా, ధార్మికంగా అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వ ఆదేశాలు పాటించాలని సూచించారు. ఈ క్రమంలోనే తాను కూడా ఆలయ ప్రాంగణంలో క్షేత్రస్థాయి పర్యటనలు చేసి, భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. దుకాణదారులనుండి యాత్రికులకు ఎదురవుతున్న సమస్యలతో పాటు, పారిశుధ్యం, ట్రాఫిక్ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ పర్యటనలో దేవస్థానం పారిశుధ్య, ఇంజినీరింగ్ అధికారులు, వన్‌టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గురు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యలపై పోరాటం

విజయవాడ : న్యాయవాదుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తామని న్యాయవాదులన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాక్టీసింగ్ అడ్వకేట్ సొసైటీ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులుగా బొలిశెట్టి గౌరీ మణి (పిఠాపురం) జనరల్ సెక్రెటరీగా కనిశెట్టి వెంకట రంగారావు (విజయవాడ)గా ఆదివారం నియమితులయ్యారు. ఎపి ప్రాక్టిసింగ్ అడ్వకేట్స్ వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గం ఏర్పాటు సందర్భంగా గౌరీమణి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి న్యాయవాదులకు రావాల్సిన బెనిఫిట్స్ అన్ని రావడానికి ప్రయత్నిస్తానన్నారు. వెంకట రంగారావుగారు మాట్లాడుతూ నాన్ ప్రాక్టీస్ అడ్యుకేట్స్ వల్ల చాలా సమస్యలు ఎదురవుతున్నాయని దానివల్ల ప్రాక్టీసింగ్ చేసే అడ్వకేట్స్ వృత్తిని నమ్ముకునే న్యాయవాదులందరూ అన్యాయం అవుతున్నారని వారికి రావాల్సిన బెనిఫిట్స్ సగం పైగా నాన్ ప్రాక్టీస్ అడ్వకేట్స్‌కి వెళ్ళిపోతున్నాయని అన్నారు. 35 సంవత్సరాలు దాటిన న్యాయవాదులకి వెల్ఫేర్ లేదని దీనిపై బార్ కౌన్సిల్ వారు ఆలోచించాలని కోరారు. తక్షణమే 35 సంవత్సరాల్ని 50 సంవత్సరాలుగా పెంచి కట్టవలసిన ప్రీమియం ఎమౌంట్‌ని ఎవరికైనా సరే రూ.పదివేలుగా ఉంచాలని డిమాండ్ చేశారు. ఆర్థికంగా దిగువ వర్గాల్లో ఉన్న న్యాయవాదులకు ఉచితమైన ఇల్లు ఇవ్వాలని, ఇన్సూరెన్స్ అనేది బార్ కౌన్సిలర్ వారు లేకుండా చేశారని దానిపై సమీక్షించాలని, సొసైటీ సభ్యులకు ఇన్సూరెన్స్ కంపెనీలతో మాట్లాడి ఇన్సూరెన్స్ కల్పించడానికి ప్రయత్నిస్తామన్నారు.

కార్యవర్గ సభ్యులుగా చోడవరం బార్ న్యాయవాది అదత్రావు వెంకట్రావు, రామచంద్రపురం బార్ న్యాయవాది చిన్నం వీరెడ్డి వైస్ ప్రెసిడెంట్ గానూ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా విశాఖపట్నం బార్ న్యాయవాది చక్రవర్తి, సెక్రటరీలుగా పార్వతీపురం బార్ సభ్యుడు కె.నవీన్, సోంపేట బార్ సభ్యుడు బమ్మిడి రాజశేఖర్, జాయింట్ సెక్రటరీలుగా తుని బార్ సభ్యుడు సూర్య ప్రకాష్, వేణు గోపాల్, ట్రెజరర్‌గా గొర్లె అప్పారావు, మెంబర్లుగా నందిగామ బార్ న్యాయవాది యరగొర్ల రామారావు, బెజవాడ బార్ సభ్యులు వరహాలక్ష్మి, ముద్దాడ సత్యనారాయణ, ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రంగారావు తెలిపారు. ఆ తరువాత జరిగిన కార్యవర్గ సమావేశంలో పూర్వపు కృష్ణా జిల్లా, ప్రస్తుత ఎన్‌టిఆర్ జిల్లా ప్రాక్టిసింగ్ అడ్వకేట్స్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్‌గా నందిగామ బార్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబును నియమించినట్లు రంగారావు తెలిపారు.

నేడు హుండీల లెక్కింపు

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న తిరుపతమ్మ తల్లి అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు సోమవారం 8 గంటలకు ఆలయ మండపంలో లెక్కిస్తున్నట్లు ఆలయ ఇఒ కిషోర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ సిబ్బందితో పాటు ఆసక్తి కలిగిన వారు ఈ లెక్కింపులో పాల్గొనవచ్చని తెలిపారు.

మసీదు కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - వత్సవాయి : మండల కేంద్రమైన పనిగంచిప్రోలు స్థానిక పురాతన జమ్మా మసీద్ నూతన కమిటీని మసీదు ఆవరణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మసీదు కమిటీ అధ్యక్షుడిగా మహమ్మద్ అజాద్ వైస్ ప్రెసిడెంట్‌గా మేర మొహిద్దీన్ కార్యదర్శిగా షేక్ అక్బర్‌తో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం వారిని సన్మానించారు.

సర్టిఫికెట్లు అందుకున్న క్రీడాకారులు

ఈత పోటీల్లో విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్లు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : డ్రీమర్స్ స్విమ్మింగ్ అసోసియేషన్ ఫౌండర్ కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు, లక్ష్మీ ఆధ్వర్యంలో పట్టణ సమీపంలోని పాలేరులో నిర్వహించిన 2వ ఓపెన్ వాటర్ ఈతల పోటీల్లో బాలికలు 10 మంది, బాలురు 14 మంది, మహిళలు 10 మంది, పురుషులు ఏడుగురు మొత్తం 41 మంది పాల్గొన్నారు. వీరిలో గెలుపొందిన వారికి జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చేతుల మీదుగా సర్టిఫికెట్ మెడల్స్ అందజేశారు.

విజేతలందరికీ డ్రీమర్ స్విమ్మింగ్ అసోసియేషన్ టీం మేనేజర్ అన్నంనీడి కళ్యాణ్, ప్రెసిడెంట్ మందడపు శ్రీనివాసరావు, జనరల్ సెక్రెటరీ కలాలి నరేష్, కోచ్ పొట్టాబత్తిన సందీప్ అడ్డగోటం రమేష్ బాబు, డాక్టర్ సామినేని దీపక్ కుమార్, కుర్ర శ్రీనివాస్ పరిణయం రమాదేవి, గంధం రాంబాబు, తుమ్మడుపు నారాయణ, కో కన్వీనర్ యలదండి శ్రీనివాసరావు, కూచిపూడి శ్రీనివాసరావు, పాలాది అప్పారావు, ఉపాధ్యాయులు పర్సా లక్ష్మణరావు, కృష్ణా స్విమర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు డిఎస్‌పి మోటపోతుల కిషోర్ బాబు, అధ్యక్షులు, కె.కరుణాకర్, పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు రాటకొండ శ్రీనివాస్, పిన్నెల్లి పాండురంగరావు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - వత్సవాయి : వత్సవాయి మండలంలోని గోపినేనిపాలెం గ్రామంలో గ్రామ ప్రజల సమక్షంలో ఏర్పాటు చేసుకుంటున్న దుర్గామాత స్వరూపిణి మేరమా దేవాలయ శంకుస్థాపన ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొన్నారు. మాజీ సొసైటీ అధ్యక్షులు కట్ట శ్రీనివాస్ రావు, ఎంపీటీసీ తేజవత్ హుస్సేన్, భూక్య రవి, తేజవత్ శ్రీను, గోపాలరావు, గోపి పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మంత్రి అనగాని

పర్యాటకులకు సందడి

- ఘనంగా ముగిసిన మసులా బీచ్ ఫెస్ట్
- చివరి రోజు లక్షలాది మంది పర్యాటకుల సందర్శన
- కిలోమీటర్ల మేర నిలిచిపోయిన ట్రాఫిక్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : గేట్ వే అఫ్ అమరావతి పేరుతో మచిలీపట్నం మంగిన పూడి సముద్ర తీరాన రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మసులా బీచ్ ఫెస్ట్ ఆదివారంతో ముగిసాయి. నాలుగురోజుల పాటు నిర్వహించిన ఈ పెస్టివల్ లో సుమారు పది లక్షల మంది పర్యాటకులు సందర్శించారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర గనులు, భూగర్భవనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సారథ్యంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న మసులా బీచ్ ఫెస్టివల్ విజయవంతంగా ముగిసింది. సుమారు 15 లక్షల మంది పర్యాటకులు బీచ్ ఫెస్టివల్ కు వచ్చినట్టు అధికారులు అంచనా వేశారు. చివరి రోజైన ఆదివారం ఒక్క రోజే 5 నుండి 8 లక్షల మంది పైబడి పర్యాటకులు తరలి రావడంతో మంగినపూడి బీచ్ కిక్కిరిసింది. ఉదయం నుండి రాత్రి వరకు బీచ్ కు పర్యాటకుల తాకిడి కనిపించింది. రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా పర్యాటకులు తరలి వచ్చారు. దీంతో బీచ్‌కు వచ్చే రోడ్లన్నీ వేలాది వాహనాలతో రద్దీగా మారాయి. కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడం పోలీసులకు కష్టతరంగా మారింది. బీచ్ ఫెస్టివల్‌తో పాటు నేషనల్ వాటర్ స్పోర్ట్స్ కూడా నిర్వహించడంతో పెద్ద ఎత్తున క్రీడాకారులు తరలి వచ్చారు. రాష్ట్రంలో తొలిసారిగా నిర్వహించిన 3వ జాతీయ సీ కయాకింగ్ పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ పోటీలకు 14 రాష్ట్రాల నుండి క్రీడాకారులు తరలి వచ్చారు. సీ కయాకింగ్ పోటీలతో పాటు జాతీయ స్థాయి బీచ్ కబడ్డీ పోటీలను నిర్వహించారు. క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో బీచ్ వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఫ్లడ్ లైట్ వెలుగుల్లో జరిగిన బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్ పోటీలు ఉత్కంఠభరితంగా జరిగాయి. మరో పక్క సాయంత్రం పూట నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, సినీ సెలబ్రెటీల షోలు పర్యాటకులను అలరించాయి. అదరహో అన్నట్టు స్టేజ్ ఈవెంట్స్ ను నిర్వాహకులు నిర్వహించారు. చివరి రోజు ఢీ షో ఫేమ్ రాజు మాస్టర్ తన నత్య బందంతో చేసిన డ్యాన్స్ లు ఆహుతులను హుషారెక్కించాయి. ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ రామ్ మిరియాల లైవ్ మ్యూజిక్ తో పర్యాటకులను మైమరపింప చేశారు. జబర్దస్త్ టీ సునామీ సుధాకర్, నరేష్, వినోద్ తమ స్కిట్స్ తో పర్యాటకులను కడుపుబ్బా నవ్వించారు. త్రిముఖ చిత్ర యూనిట్ బీచ్ ఫెస్టివల్ లో సందడి చేశారు. సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్ ను మసులా బీచ్ ఫెస్టివల్ వేదికగా ప్రారంభించారు. మొత్తంగా నాలుగు రోజులపాటు నిర్వహించిన బీచ్ ఫెస్టివల్ అదరహో అన్నట్టు విజయవంతమైంది.

జబర్దస్త్ టీం సందడి

ట్రాఫిక్ రద్దీ

బీచ్ కబడ్డీ పురుషుల విజేత ఆంధ్రప్రదేశ్

- బీచ్ కబడ్డీ మహిళల ఛాంపియన్ హర్యానా
- బీచ్ వాలీబాల్ పురుషుల ఛాంపియన్ విజయనగరం
- బీచ్ వాలీబాల్ మహిళల ఛాంపియన్ గుంటూరు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : 13వ జాతీయ స్థాయి బీచ్ కబడ్డీ పురుషుల విభాగం ఫైనల్స్ లో రాజస్థాన్‌పై ఆంధ్రప్రదేశ్ జట్టు విజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. మహిళల విభాగంలో హర్యానా, హిమాచల్ ప్రదేశ్ జట్లు ఫైనల్స్ లో తలపడగా హర్యానా ఛాంపియన్ గా నిలిచింది. పురుషుల విభా గంలో రాజస్థాన్ ద్వితీయ స్థానం, ఉత్తరఖండ్, హర్యానా సంయుక్తంగా తతీయ స్థానం దక్కించుకోగా మహిళల విభాగంలో హిమాచల్ ప్రదేశ్ ద్వితీయ స్థానం, ఉత్తరప్రదేశ్, పంజాబ్ సంయుక్తంగా తతీయ స్థానం సాధించాయి. గత నాలుగు రోజులుగా మచిలీపట్నం మంగినపూడి బీచ్‌లో జరుగుతున్న మసుల బీచ్ ఫెస్ట్ ఆదివారంతో ముగిసింది. ఈ బీచ్ ఫెస్ట్‌లో భాగంగా జాతీయస్థాయి సీ కానోయింగ్ ఛాంపియన్ షిప్, జాతీయస్థాయి బీచ్ కబడ్డీ ఛాంపియన్ షిప్, ఆహ్వానపు బీచ్ వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఆదివారం జరిగిన వాలీబాల్ ఫైనల్స్ లో పురుషుల విభాగంలో కష్ణాజిల్లాపై 2-0 తేడాతో విజయనగరం జట్టు విజయం సాధించి ఛాంపియన్ గా నిలిచింది. విశాఖపట్నం జట్టు తతీయస్థానం దక్కించుకుంది. మహిళల విభాగం లీగ్ పద్ధతిలో జరుగగా గుంటూరు ప్రథమ, విశాఖపట్నం ద్వితీయ, కృష్ణాజిల్లా జట్టు తృతీయస్థానం కైవసం చేసుకున్నాయి.

సాంప్రదాయ కళల హోరు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మసుల బీచ్ ఫెస్టివల్ చివరి రోజైన ఆదివారం సాయంత్రం ప్రధాన వేదికపై సాంప్రదాయ కళల హెూరులో సముద్రపు అలల హెూరులో అశేష జనవాహిని ఓలలాడింది. కూచిపూడి నత్యానికి పుట్టినిల్లు కష్ణాజిల్లా. కాగా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో గత నాలుగు రోజుల నుంచి మసుల బీచ్ ఫెస్టివల్ లో ఎన్నో వినోద విజ్ఞాన కార్యక్రమాలతోపాటు సాంప్రదాయ కళల ప్రదర్శన రీతులతో ప్రేక్షకులను అలరించాయి. అరుణోదయ కళాసమితి విజయవాడ వారిచే కూచిపూడి నత్య ప్రదర్శనలో భాగంగా "తాండవకరి", "అలిగిరి నందిత" గేయ నత్యాలు,సంగీతానికి అనుగుణంగా కూచిపూడి నత్యంతో కూడిన "కోలాటం" ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకు న్నాయి. చిట్టూర్పు నాంచరయ్య బందం డప్పు ప్రదర్శన, కోలాటం ప్రదర్శనలు ప్రేక్షకులను ఉర్రూత లూగించాయి.

కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు అనగాని, కొల్లు, ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ల

పాల కేంద్రం అధ్యక్షునిగా రమేష్

ప్రజాశక్తి - వత్సవాయి : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల కేంద్రం సొసైటీ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నట్లు జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ మంత్రి, కృష్ణాజిల్లా కెడిసిసి బ్యాంకు చైర్మన్ నెట్టెం శ్రీ రఘురాం అన్నారు. పెనుగంచిప్రోలు మండలం, నవాబుపేట గ్రామంలో విజయ పాలకేంద్రం అధ్యక్షుడిగా చింతా రమేష్, కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పాడిపంట అభివృద్ధి చెందాలని ప్రతి ఇంట్లో పాడి అభివృద్ధి చెందినప్పుడే ఆ ఇల్లు అభివృద్ధి చెందుతుందని అన్నారు. ముత్యాలమ్మ తల్లి, అంకాలమ్మ తల్లి గుడి శంకుస్థాపన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల పార్టీ అధ్యక్షుడు చింతల వెంకట సీతారామయ్య జగ్గయ్యపేట మండల అధ్యక్షుడు కట్ట వెంకట నరసింహారావు నవాబుపేట గ్రామ నాయకులు చింతా వెంకటేశ్వరరావు గ్రామ పార్టీ అధ్యక్షులు నంబూరి వెంకటేశ్వరరావు రామన్న పంటచెరువు అధ్యక్షులు గింజుపల్లి వెంకటయ్య గింజుపల్లి రోశయ్య జామ ఆనందరావు, టిడిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

హైస్కూల్లో ప్రవేశాలకు క్యాంపెయిన్

ప్రజాశక్తి - వీరులపాడు : దొడ్డదేవరపాడులో నూతనంగా అప్‌గ్రేడ్ అయిన హైస్కూల్లో ప్రవేశాల కొరకు వి.అన్నవరంలో అడ్మిషన్ క్యాంపెయిన్ నిర్వహించారు. చడం జరిగింది. ఈ కార్యక్రమంలో దొడ్డదేవరపాడు ఎస్ఎంసి చైర్మన్ శ్రీ స్వర్గం శ్రీహరి వి అన్నవరం పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ శ్రీ గండేపల్లి ప్రసాద్, దొడ్డ దేవరపాడు గ్రామ పెద్దలు అప్పసాని పుల్లారావు బోజడ్ల దుర్గారావు, పాఠశాల ఉపాధ్యాయులు జి.కోటయ్య తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కల్పిస్తున్న సౌకర్యాలను వివరిస్తూ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సర్గం శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కావలసిన మౌలిక సౌకర్యాలన్నీ సమకూర్చినట్లు మంచి వాతావరణంలో ఉన్నతమైన ఉపాధ్యాయుల చేత విద్యా బోధన జరుగుతుందని తల్లిదండ్రులందరూ పాఠశాలను ఒకసారి పరిశీలించి విద్యార్థుల్లో ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని కోరారు.

మహిళలపై తప్పుడు వ్యాఖ్యలు సిగ్గుచేటు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : సాక్షి టివి చర్చా కార్యక్రమంలో అమరావతి మహిళలపై చేసిన వ్యాఖ్యలు తీవ్రమైన ఆవేదనకు గురి చేస్తున్నాయని టిడిపి నాయకుడు ముప్పిడి నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. మహిళల పట్ల గౌరవం చూపడం మన భారతీయ సంస్కృతిలో అతి ప్రాముఖ్యమైన అంశం అనీ అమరావతి ఉద్యమంలో పాల్గొన్న మహిళలు వర్షాన్ని, ఎండను తట్టుకుని ప్రజాస్వామ్య బద్ధంగా పోరాటం చేశారని అలాంటి మహిళలపై తక్కువస్థాయిలో మాట్లాడడం తగదని అన్నారు. ఇది కేవలం వ్యక్తిగత గౌరవానికి దెబ్బ కాదు ఇది మహిళా గౌరవాన్ని అణచే ప్రయత్నం' అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. **తిరువూరు :** కృష్ణంరాజు అమరావతిని వేశ్యల రాజధానిగా వ్యాఖ్యానించిన రాజకీయ విశ్లేషకుడుపై కేసు నమోదు చేసి చట్టపరంగా శిక్షించాలని నగర పంచాయతీ చైర్ పర్సన్ కొలికపోగు నిర్మల టిడిపి మహిళలతో కలిసి ఆదివారం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సత్య నారాయణకు ఫిర్యాదు చేశారు. సాక్షి టీవీ నిర్వహించే చర్చా కార్యక్రమాల్లో పాల్గొన్న కృష్ణంరాజు అమరావతిని వేశ్యల రాజధాని అభివర్ణించడం అంటే రాష్ట్ర మహిళలందర్నీ అన్నట్లేనని నిర్మల పేర్కొన్నారు. ఆడబిడ్డలను అవమానించిన వారిని ఉపేక్షించకుండా వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలి ఎస్ఐ కు విజ్ఞప్తి చేశారు.

తిరువూరు ఎస్ఐ సత్యనారాయణకు వినతిపత్రం అందజేస్తున్న మహిళలు

శాతవాహన పరిరక్షణ కమిటీ ఏర్పాటు

నినాదాలు చేస్తున్న శాతవాహన పరిరక్షణ కమిటీ

విజయవాడ : శాతవాహన కళాశాల మైదానం కబ్జాకు గురవడం భవనాలు కూల్చివేత వంటి విషయాలు అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో కళాశాలను కాపాడుకోవాలని కోరుతూ కళాశాల పూర్వ విద్యార్థులు పూర్వ సిబ్బంది ఉద్యోగ ఉపాధ్యాయులు అందరూ కలిసి శాతవాహన కళాశాల పరిరక్షణ కమిటీగా ఏర్పడ్డారు. ఆదివారం పూర్వ విద్యార్థులు ఆక్రమిత ప్రాంతం పరిశీలించారు. ఆక్రమణదారులపైన కూల్చివేతకు కారణమైన వారిపైన తగిన చర్యలు చేపట్టాలని నినాదాలు చేశారు. అనంతరం ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి కమిటీగా ఏర్పడ్డారు. కన్వీనర్‌గా కళాశాల పూర్వ ప్రధాన అధ్యాపకులుగా ప్రస్తుతం దుర్గా మల్లేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ ఉపాధ్యక్షులుగా ఉన్న వి.సాంబిరెడ్డి, కో కన్వీనర్‌గా పూర్వ విద్యార్థులు ఎమ్.విష్ణువర్ధన్, నవనీతం సాంబశివరావు ప్రచార కమిటీ కన్వీనర్‌గా మోతుకూరి అరుణ కుమార్, కమిటీ సభ్యులుగా కందిరి వెంకటేశ్వరరావు చుండూరు నరేంద్ర, వి.శ్రీనివాసరావు, వల్లూరు నాగబాబు, వేదాంతం కిరణ్, మల్లంపల్లి సురేష్ ఉన్నారు. అందరినీ కలుపుకుని త్వరలో భవిష్యత్తు కార్యాచరణతో ముందుకు వెళ్లనున్నట్లు పైఅధికారులను కలుస్తామని సాంబిరెడ్డి తెలిపారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసులు

విజయవాడ : పోలీసు కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ల పోలీసు అధికారులు వారి వారి సిబ్బందితో కలిసి ఆయా పోలీసు స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు, లా అండ్ ఆర్డర్, క్రైమ్ సస్పెక్ట్‌లకు, చెడునడత కలిగిన వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా నేర ప్రవృత్తిని మాని మంచి నడవడికతో, సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక కార్యక్రామాలలో పాల్గొనకూడదని అన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా చేయకుండా సత్ ప్రవర్తన మార్గంలో నడవాలని, ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలను దూరం చేసుకుని మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ప్రతి ఒక్కరిపై పోలీస్ వారి నిఘా ఉంటుందన్నారు.

వంతెన నిర్మాణంతో ప్రజల కల సాకారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని ముక్త్యాల కృష్ణానదిపై నిర్మించనున్న బ్రిడ్జి వల్ల దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న జిల్లా, గుంటూరు జిల్లాల ప్రజల కల సాకారం కానుందని జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను తెలిపారు. ఆదివారం బ్రిడ్జ్ నిర్మాణ పనులను, అనంతరం వంతెన నిర్మాణ కాంట్రాక్టర్ ప్రతినిధులను ప్రస్తుత పరిస్థితుల వివరాలడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉదయభాను మాట్లాడుతూ గత 7, 8 దశాబ్దాలుగా రెండు జిల్లాల ప్రజలు వంతెన సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, రైతులు వ్యాపారస్తులు, ప్రయాణికులు, విద్యార్థులు పట్టణ ప్రాంతాలకు రావాలంటే పడవల మీద రావడం గానీ చుట్టూ తిరిగి రావడంతో అనేక ఇబ్బందులు పడేవారని తెలిపారు. ముఖ్యంగా రైతులు తాము పండించిన పంట ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునేందుకు ఈ బ్రిడ్జి లేకపోవడంతో చాలా అవస్థలు పడేవారని విద్యార్థులు కూడా ఉన్నత విద్యను అభ్యసించేందుకు పట్టణ ప్రాంతానికి వెళ్లాలంటే బ్రిడ్జి లేకపోవడంతో పడవల మీద ప్రయాణం చేస్తూ ఉండేవారని వర్షాకాలం వస్తే చాలా అవస్థలు పడేవారని అన్నారు. దీంతో పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు నంబూరి శంకర రావు, తాను గత ప్రభుత్వ దష్టికి బ్రిడ్జ్ విషయాన్ని తీసుకురావడంతో స్పందించి నాబార్డ్ నిధుల నుండి 60 కోట్ల మంజూరు చేయడంతో బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు అన్నారు.

వంతెన నిర్మాణానికి సంబంధించిన మ్యాప్‌ను చూస్తున్న సామినేని

పాలు పొంగళ్ల పాకలో మంటలు

ప్రజాశక్తి - వత్సవాయి : దేవస్థానం వద్ద పాల పొంగళ్ళు పొంగిస్తుండగా ప్రమాదవశాత్తు పాకకు నిప్పు అంటుకున్న సంఘటన మండల కేంద్రమైన పనుగంచిప్రోలులో తిరుపతమ్మ దేవస్థానం వద్ద చోటుచేసుకుంది. ఆదివారం దేవస్థానానికి వచ్చిన యాత్రికులు మొక్కుబడులు తీర్చుకోవడం కోసం పాల పొంగళ్ళు పొంగిస్తుండగా ప్రమాదవశాత్తు పాక కూలి పొయ్యి మీద పడటంతో తాటాకులకు నిప్పంటుకుంది. సమీపంలో ఉన్నవారు వెంటనే తాటాకులు తొలగించి నీళ్ల చల్లి మంట ఆర్పారు. ఫైర్ ఇంజన్‌కు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరి మంటలను అదుపు చేసింది. పాల పొంగళ్ల చేసే 5 పాకలు ఈ ఘటనలో కూలిపోయాయి. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని దేవస్థానం ఆలయ చైర్మన్, అధికారులు, భక్తులు ఊపిరి పీల్చుకున్నారు.

కూలిపోయిన పాలపొంగళ్లు వండే పాక

మద్దులమ్మకు వరదపాశం

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామ సమీపంలో గల రిజర్వు ఫారెస్ట్‌లో ఉన్న మద్దులమ్మకు ఆదివారం వరద పాశం పోశారు. కంచికచర్ల మండలం, గొట్టుముక్కల, వీరులపాడు మండలం నరసింహారావు పాలెం గ్రామ ప్రజలు కలిసి వరద పాశం పోసే కార్యక్రమంలో పాల్గొన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు పాల్గొన్నారు. నందిగామ ఎమ్మెల్యే తంగీరాల సౌమ్య ప్రభుత్వ విప్ ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. దేవాలయ కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనటంతో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

అన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - వత్సవాయి : తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా ఖమ్మం పట్టణం ద్వారకా నగర్ వాస్తవ్యులు నామా శరత్ బాబు వసుధ దంపతులు తిరుపతమ్మ దేవస్థానం అన్నదాన పథకానికి 10,116 రూపాయలు విరాళంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి, డిప్యూటీ కమిషనర్ బిహెచ్‌విఎస్ఎన్.కిషోర్ కుమార్‌కు అందజేశారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రం, తీర్థ ప్రసాదంతో సత్కరించారు.

పాండును సన్మానిస్తున్న వెలంపల్లి, తదితరులు

వైసిపి పాండుకు సత్కారం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : స్థానిక బ్రాహ్మణ వీధిలోని వైసిపి విజయవాడ పశ్చిమ కార్యాలయంలో ఆదివారం ఇటీవల నూతనంగా నియమితులైన వైసిపి విజయవాడ పశ్చిమ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు బత్తుల పాండు పశ్చిమ వైసిపి ఇన్చార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావుని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి బత్తుల పాండుని శాలువాతో సన్మానించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో 56వ డివిజన్ కార్పొరేటర్ యలకల చలపతిరావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న దాతలు

మఠం శివాలయానికి విరాళం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణ సమీపంలోని పాలేటివొడ్డున గల మఠం శివాలయం పునర్నిర్మాణానికి యాత్రికులు పంతంగి శ్రీనివాసరావు, పద్మావతి కుమారులు సాయి మనోహర్, రవితేజ సంయుక్తంగా ఆలయ కమిటీ సభ్యులకు రూ.25,116 విరాళంగా అందజేశారు.

విజయ పాలడైరీ నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు మండలం, నవాబుపేట గ్రామంలో విజయ పాల డైరీ అధ్యక్షుడు, డైరెక్టర్ల ప్రమాణస్వీకారంలో ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందిస్తాం : ఎంఎల్ఏ

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఏలూరు రోడ్డులోని ప్రజావేదిక కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే రాము గతంలో చేసిన సూచనల మేరకు సిద్ధం చేసిన ప్రతిపాదనల నివేదికలను అధికారులు ఆయనకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ టిడ్కో కాలనీ నుండి గుడ్లవల్లేరు మండలం కౌతవరం సబ్ స్టేషన్ వరకు 13 కిలోమీటర్ల మేర రూ.2.20కోట్లతో 33కె.వి నూతన విద్యుత్ లైన్ నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందన్నారు. నందివాడ మండలంలో ప్రత్యేక పరిస్థితుల వల్ల అక్కడి గ్రామాల్లో అధికంగా విద్యుత్ సమస్యలు నెలకొన్నాయన్నారు. నందివాడ నుండి పెదవిరివాడ వరకు 10 కిలోమీటర్ల మేర నూతన 33 కె.వి విద్యుత్ లైన్ నిర్మాణానికి రూ.1.50కోట్లు, పుట్టగుంట - నందివాడ మధ్య పది కిలోమీటర్ల మేర 33 కె.వీ లైన్ల నిర్మాణానికి రూ.1.50 కోట్లు, పోలుకొండ పరిసర ప్రాంతాల్లో 11 కె.వి లైన్ల మరమ్మత్తులు, నూతన ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు, సబ్ స్టేషన్లలో బ్రేకర్ల ఏర్పాటుకు కోటిరూపాయలతో ప్రతిపాదన రూపొందించినట్లు తెలిపారు. పట్టణ వ్యాప్తంగా ప్రజలకు అవసరమైన ప్రాంతాల్లో నూతన ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు, విద్యుత్ లైన్ల మరమ్మతులకు కోటి రూపాయలతో ప్రతిపాదనలు రూపొందించామన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఏడీలు మాణిక్యవర్మ, కిరణ్, డి.ఈ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంఎల్ఎ యార్లగడ్డ

యూనివర్సల్ ప్రింటింగ్ సిస్టం సంస్థ ప్రారంభం

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఒక పరిశ్రమలో ఉద్యోగిగా పనిచేసి ఆ అనుభవంతో పరిశ్రమను ప్రారంభించి విజయం సాదించి దాని కొనసాగింపుగా మరో పరిశ్రమ స్థాపిం చడం అభినందనీయమని గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఆదివారం మండలంలోని వెన్నూతల గ్రామంలో నూతనంగా నిర్మితమైన యూనివర్సల్ ప్రింటింగ్ సిస్టం సంస్థను లాంఛనంగా రిబ్బన్ కట్ చేసి వెంకట్రావు ప్రారంభించారు. ఈ సంధర్భంగా జరిగిన సభలో వెంకట్రావు మాట్లాడుతూ ఇప్పటికే మల్లవల్లి, వీరపనేని గూడెం పారిశ్రామిక కేంద్రంలో అభివద్ధికి కృషి చేస్తున్నామన్నారు. పరిశ్రమ వ్యవస్థాపకులు పామర్తి సుబ్బారావు, బ్యాంకు అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

క్రమశిక్షణకు చిరునామా 'శ్రీ బాలబాను విద్యాలయం'

ప్రజాశక్తి-కోడూరు : కోడూరులోని శ్రీ బాలబాను విద్యాలయం 1997 స్థాపించిన నాటి నుంచి నేటి వరకు వేలాదిమంది విద్యార్థులను తీర్చిదిద్ది వారి ఎదుగుదలకు బాసటగా నిలిచింది. ఈ సందర్భంగా శ్రీ బాలబాను విద్యాలయం చైర్మన్, ప్రిన్సిపల్ అద్దేపల్లి బాలచంద్ మాట్లాడుతూ మా గురుదేవులు కులపతి ఎక్కిరాల కష్ణమాచార్యుల ఆశీస్సులతో ఈ విద్యా సంస్థలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు నేడు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాలు చేస్తూ ఉన్నత స్థానంలో ఉన్నారన్నారు. విద్యార్థులకు చిన్ననాటి నుంచి క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్పించడం, శారీరక, మానసిక, నైతిక, వ్యక్తిత్వ వికాసం సహజ సిద్ధంగా లభించేలా అన్ని రకాల కార్యక్రమాలు నిర్వహిస్తూ కార్పొరేట్ కళాశాలలకు దీటుగా కోడూరు మండల ప్రజలకు క్రమశిక్షణ, భక్తిశ్రద్ధలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. విశాలమైన ఆటస్థలం, డిజిటల్ క్లాసులు, ప్రతి వీకెండ్ లో క్విజ్ కాంపిటీషన్స్, స్పోర్ట్స్ కాంపిటేషన్స్, నిర్వహించి విద్యార్థుల మానసిక స్థితి అభివద్ధి చెందేలా చూస్తామని అన్నారు. అంతేకాకుండా నర్సరీ నుండి రెండవ తరగతి వరకు విద్యార్థులకు ప్లే స్కూల్ విధానంలో విద్యను బోధిస్తామని, భవిష్యత్ లో పోటీ పరీక్షలను దీటుగా ఎదుర్కొనడానికి 9,10 తరగతుల విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నట్లు వివరించారు ముఖ్యంగా భారతీయ సంప్రదాయాలను గౌరవిస్తూ అన్ని మతాల పండుగలను స్కూల్లో నిర్వహిస్తూ విద్యార్థులకు వాటి విలువలను నేర్పి స్తూ క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు.

ప్రిన్సిపల్ అద్దేపల్లి బాలచంద్

ప్రతిభా అవార్డులకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-మొవ్వ : ఈఏడాది మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షలలో ప్రతిభ కనబరిచిన షైనింగ్ స్టార్స్-2025 ప్రతిభ అవార్డులకు మొవ్వ మండలంలో ఏడుగురు విద్యా ర్థులు ఎంపికైనట్లు మండల విద్యాశాఖాధికారి-1 ఎన్.శివ శంకరరావు ఆదివారం వెల్లడించారు. వీరికి జిల్లా కేంద్రమైన మచిలీపట్నం జడ్పీ కన్వెన్షన్ హాలులో సోమవారం ఉదయం 10 గంటలకు జరిగే అభినందన సభలో నగదు, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేస్తారని ఆయన వివరించారు. వీరిలో ఆరుగురు ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల విద్యార్థులు కాగా ఒకరు మొవ్వజిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని అని వివరించారు. మొవ్వ హెూలీ స్పిరిట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థినులు తిరుమలశెట్టి నిఖితసాయి (575), పోటుచోహిత లాస్య సాయి (482), రాయల మహాశివరాణి (583), కోసూరువిజయశ్రీ సన్నువర్ (ఇంగ్లీష్/తెలుగు మీడియం) పాఠశాల విద్యార్థిని వక్కలగడ్డ తేజేశ్వని(582), మొవ్వ హెూలీ స్పిరిట్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థి పామర్తి వెంకట సాయి యశ్వంత్ (588), అదే పాఠశాలకు చెందిన వడ్డిముక్కల అన్విత జోయ్ (591), మొవ్వ పిఎం శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని కూతాడివైశాలి(508) ఎంపికయ్యారని వెల్లడించారు.

మాట్లాడుతున్న చిత్రబృందం

'త్రిముఖ' చిత్ర బృందం సందడి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మసులా బీచ్ ఫెస్టివల్ లో త్రిముఖ చిత్ర బృందం సభ్యులు ఆదివారం సందడి చేసారు.ఆదివారం బీచ్ ఫెస్టివల్ వద్ద విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. బందరకు చెందిన యోగేష్ కల్లే హీరోగా నటిస్తుం డగా హీరోయిన్‌గా ఆకృతిఅగర్వాల్, సాహితీలు నటిస్తున్నారనీ, రాజేష్ ఈ సినిమా డైరెక్టర్ పనిచేస్తున్నారనీ చిత్ర బృందం తెలిపింది. ఈ సందర్భంగా మసులా బీచ్ ఫెస్టివల్ లో త్రిముఖ చిత్ర హీరో యోగేష్ మాట్లాడుతూ త్రిముఖ సినిమాను పాన్ ఇండియా చిత్రంగా నిర్మాణం చేశామన్నారు. 5 భాషల్లో విడుదల చేయాలని చూస్తున్నా మన్నారు. మూవీ ప్రమోషన్ ఇక్కడి నుంచి ప్రారంభిస్తున్నామన్నారు. ఈ నెలాఖరులోపు సినిమా విడుదల తేదీని ప్రకటిస్తామనీ, నేను పుట్టి పెరిగింది మచిలీపట్నంలోనే అని, ఇక్కడే చదువుకున్నానని, నేను పుట్టిన ఊరి నుంచి నా సినిమా ప్రమోషన్ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు రమేష్ , శ్రీదేవి మద్దాలి, చిత్రం శ్రీను జూనియర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

భారీ అన్నసమారాధన

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిధిలోని ఉల్లిపాలెం గ్రామ శివారు శ్రీరాంపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ సీతారామ లక్ష్మణ హనుమసహిత శ్రీ గణపతి స్వామివార్ల విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం వేద పండితులచే ప్రత్యేక హెూమాది కార్యక్రమాలు నిర్వహించి, 7 గంటల 47 నిమిషాలకు విగ్రహాల ప్రతిష్ట చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం వద్ద ఏర్పాట్లను కమిటీ వారు పర్యవేక్షించగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలేవీ..?

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో మౌళిక సదుపాయాలు లేవు. స్లాబు పెచ్చులు ఎప్పుడు ఊడతాయో తెలియని పరిస్థితి. మౌలిక వసతులు లేకపోవడంతో ఒక గదిలో ముగ్గురు డాక్టర్లు ఉండి రోగులను పరీక్షించాల్సి వస్తుంది. డెంటల్ డాక్టర్ ఉన్న సదుపాయాలు లేకపోవడంతో వైద్యం అందడం లేదు. దీంతో దంత వైద్యం ప్రశ్నార్థకం అవుతుంది. ఓపి బ్లాక్, వైద్యులకు ఐదు గదులు, ఫార్మసీ బ్లాక్ కోసం ఒక భవనం కట్టాల్సి ఉంది. దీనికోసం నిధులు శాంక్షన్ చేయాలని ఐదేళ్లుగా అడుగుతున్నా ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదు. మందులు కూడా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండడం లేదని రోగులు చెబుతున్నారు. 40 పడకల ఆసుపత్రి కావడంతో ఆర్థోపెడిక్, గుండె సంబంధిత స్పెషలిస్టులు ఉండడం లేదు. ఆదివారం ఏదైనా ఎమర్జెన్సీ కేసు వస్తే అప్పుడు డాక్టర్ కు ఫోన్ చేస్తే వచ్చే పరిస్థితి. ప్రతిరోజు రాత్రి వేళలో కూడా ఇదే పరిస్థితి. ఈ క్రమంలో సిబ్బంది డాక్టర్లుగా మారి ప్రాథమిక వైద్యం చేస్తున్నారు. సాధారణమైన రోజుల్లో ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకే డాక్టర్లు ఉంటారు. ఆ తర్వాత చూద్దామన్నా డాక్టర్లు కనిపించరు, రాత్రివేళ ఏదైనా కేసు వస్తే వెంటనే విజయవాడ తీసుకువెళ్లిపోమని సిబ్బంది చెబుతున్నారు. ప్రభుత్వం చిన్న చూపు వల్ల ఈ ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పన జరగడం లేదు. ఇది 40 పడకల ఆసుపత్రి. నిత్యం జాతీయ రహదారిపై జరిగే ప్రమాదాల్లో గాయపడిన రోగులను ఇక్కడకు తీసుకువస్తారు. ఆర్థోపెడిక్ డాక్టర్ లేడు. దంత వైద్యులు ఉన్నా లేనట్లే. ఎందుకంటే పరికరాలు లేవు, మందులు లేవు. దీంతో డాక్టర్ ఖాళీగా ఉండాల్సి వస్తుంది. ఆదేవిధంగా గన్నవరం మండలంలోని పది గ్రామాల నుంచి వైద్యం కోసం జనం రోజు ఆసుపత్రికి వస్తారు. ఓపి 300 నుంచి 400 వరకు ఉంటుంది. ఆరుగురు డాక్టర్లు ఉన్నారు. అందరూ సాధారణమైన డాక్టర్లే. స్పెషలిస్టులు లేరు. నార్మల్ కాన్పులు చేయడం, కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయడం వరకే ఈ ఆసుపత్రి పరిమితమైంది. ఏదైనా ఆపరేషన్ చేయాల్సి వస్తే వెంటనే అంబులెన్స్ లో విజయవాడ పంపేస్తున్నారు. ఆపరేషన్ చేసి బయటకు తీసే డాక్టర్లు ఆ మేరకు పని చేయడం లేదని విమర్శ ఉంది. ఇక సాధారణ రోగుల బాధలు వర్ణాతీతంగా ఉన్నాయి. ఈ ఆసుపత్రిలో డిప్యూటీ సివిల్ సర్జన్, ఆర్థోపెడిక్, సర్జన్ పోస్టులు కావాల్సి ఉంది. వాటిని భర్తీ చేయడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదు. ఇంకా విచిత్రం ఉంటే ప్రస్తుతం పనిచేస్తున్న డాక్టర్లకు చూడడానికి రూములు కూడా లేని పరిస్థితి ఇక్కడ ఉంది. ఇబ్బంది లతో రోగులను చూసి పంపుతున్నారు డాక్టర్లు. మౌలిక వసతుల కల్పన కోసం కొత్త భవన సముదాయాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం తక్షణంగా ఉంది. అందుకోసం కోటి రూపాయలు కావాలని గతంలో ప్రతిపాదించారు. దీనికి తోడు పెద్ద ఎక్సరే మిషన్ ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా ఆదివారం డాక్టర్లు రాకపోవడంతో సిబ్బంది డాక్టర్లు గా మారి రోగులకు చికిత్సలు చేసి పంపుతున్నారు. ఇప్పటికైనా టిడిపి ప్రభుత్వం స్పందించి ఆసుపత్రిలో స్పెషలిస్టులతోపాటు మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.

ప్రభుత్వం నిధులు కేటాయించాలి : సిపిఎం

ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని సిపిఎం నాయకులు కోరారు. మంచినీటి సదుపాయం కోసం మరో బోర్వెల్ ను నిర్మించాలని, కరెంటు సమస్యను పరిష్కరించాలన్నారు. ఆసుపత్రిలో వైద్యుల కోసం ఐదు గదులు నిర్మాణం చేయాలని, దీనికి అవసరమైన నిధుల గురించి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పేద ప్రజలకు ఉపయోగపడే ఆసుపత్రి అభివద్ధికి తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఈ సమస్యలపై దష్టి సారించాలని స్థానిక సిపిఎం నాయకులు కోరారు.

ఎన్‌జి రంగా వర్ధంతి సభలో మాట్లాడుతున్న వడ్డే

ఎన్‌జి రంగా స్ఫూర్తితో రైతు ఉద్యమాలు

విజయవాడ : దేశంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల మీద పోరాటాలకు ఐక్యంగా ముందుకు సాగాలని అందుకు ఆచార్య ఎన్ జి రంగా వంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని రైతు ఉద్యమ నాయకులు మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు సూచించారు. ప్రముఖ రైతు నాయకులు ఎన్‌జి.రంగా 30వ వర్ధంతి సభ స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో జరిగింది. తొలుత రంగా విగ్రహానికి పూల దండలతో నివాళులర్పించారు. వడ్డే మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమం కాలంలో రైతాంగం ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారని, పార్లమెంట్ సభ్యునిగా సమర యోధుడుగా కీర్తి పొందారని, దేశ వ్యాపితంగా రైతు రక్షణ యాత్రలు చేసిన ఘనత ఉందని అన్నారు. ఆయన పేరునే వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉందని గుర్తు చేశారు. గోగినేని ధన శేఖర్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు కెవివి.ప్రసాద్, వై.కేశవరావు, మోతుకూరి వెంకటేశ్వరరావు, కొలనుకొండ శివాజీ, కోనేరు బసవేస్వరరావు, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జాతీయ మెరిట్ స్కాలర్షిప్ అవార్డుకు షేక్ జాకియా సుల్తానా

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిని కుమారి షేక్ జాకియా సుల్తానా ఎన్‌ఎమ్‌ఎమ్‌ఎస్ అవార్డుకు ఎంపికైన సందర్భంగా ప్రధానోపాధ్యాయిని బి.హేమలత విద్యార్థిని కుమారి షేక్ జాకియా సుల్తానాను శాలువతో జ్ఞాపికలను అందజేసి ఉపాధ్యాయుల సమక్షంలో సత్కరించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ అవార్డు గ్రహీతలైన విద్యార్థులకు ఆయా సబ్జెక్ట్స్‌లో శిక్షణ అందించిన ఉపాధ్యాయులను ప్రశంసించారు. మోడల్ పేపర్‌లతో పరీక్షలు నిర్వహించి మెంటల్ ఎబిలిటీతో సహా సమగ్రంగా గణితం, భౌతిక రసాయన జీవ, సాంఘిక శాస్త్రాల్లో శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు డి.నరసింహారావుని హెచ్‌ఎం హేమలత అభినందించారు. విజయం సాధించిన విద్యార్థికి సంవత్సరానికి రూ.12 వేలు చొప్పున 4 సంవత్సరాలు స్కాలర్షిప్ పొందుతారని తెలిపారు.

కృష్ణా తీర ప్రాంతాల్లో వజ్రాల వేట

వజ్రాల వేటలో మహిళలు (ఇన్ సెర్ట్‌లో) దొరికిన రంగు రాళ్లు

ప్రజాశక్తి - నందిగామ :

నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం గుడిమెట్ల, కంచికచర్ల మండలం పరిటాల చెరువులో వజ్ర వేట జోరుగా సాగుతుంది. అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు వస్తున్న ఔత్సాహికుల రాకతో గుడిమెట్ల గ్రామం సందడిగా మారింది. తొలకరి వర్షాలు పడినప్పుడల్లా వజ్రాల అన్వేషకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అన్వేషిస్తూ ఉంటారు. ప్రస్తుతం తొలకరి సహకరించడంతో భారీ సంఖ్యలో ప్రజలు వజ్రాల వేటకు వస్తున్నారు.

కృష్ణా తీరం వజ్రాలు సంపదకు నిలయం. నదీ పరివాహక ప్రాంతంలో గతంలో విలువైన వజ్రాలు దొరికాయి. ఎన్‌ఎండిఎస్ ఆధ్వర్యంలో ఇంతకుముందు తవ్వకాలు కూడా జరిగాయి. ఇప్పటికి తీర గ్రామాల్లో అడపాదడపా వజ్రాలు దొరుకుతూనే ఉన్నాయి. వర్షాకాలంలో వజ్రాల కోసం ఎక్కువగా వెతుకుతుంటారు. వజ్రాలు దొరుకుతాయనే ఆశతో స్థానికులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ గాలిస్తున్నారు. కృష్ణా నది తీరంలో విలువైన వజ్రాలు దొరుకుతాయనడానికి చారిత్రక ఆధారాలున్నాయి. బ్రిటిష్ ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ఎంతో విలువైన ప్రపంచ ప్రసిద్ధి చెందిన కోహినూరు వజ్రం కృష్ణానది తీరంలోనే దొరికింది.

పరిటాల కేంద్రంగా నిజాం పరిపాలనలో విలువైన వజ్రాలు లభిస్తుండతో స్వాతంత్ర్యానికి పూర్వం నిజాం పరిపాలన మొగులూరు, బత్తెనపాడు, గనిఆత్కూరు నాలుగు గ్రామాలు కంచికచర్ల మండలం, చందర్లపాడు మండలం కోటిపల్లి గ్రామం, ఉస్తే పల్లి గ్రామం, పొక్కునూరు, నూజివీడు దగ్గర ఉన్న మల్లవల్లి గ్రామాలను మాత్రం ఈస్ట్ ఇండియా కంపెనీకి అప్పగించలేదు. పరిటాల కేంద్రంగా పాలన చేశారు. వర్షం కురిసిన మరుసటి రోజు నుంచి వజ్రాలు వర్షాకాలంలో ఎక్కువగా దొరుకుతుంటాయి. వర్షం కురిసిన మరుసటి రోజు ఎక్కువ మంది ప్రజలు వజ్రాల కోసం వెతుకుతుంటారు. వర్షానికి మట్టి పైభాగం పొర కొట్టుకుపోతుంది. పొర కింద ఉండే వజ్రాలు బయట పడతాయి. సాగు భూముల్లో కూడా వజ్రాలు దొరికాయి. రెండు సంవత్సరాల క్రితం ఒక రైతు పొలం దున్నుతుండగా కొడవటికల్లు గ్రామానికి చెందిన ఒక రైతుకు విలువైన వజ్రం దొరికింది. ఆ గ్రామంలోని రెండు మూడు వజ్రాలు దొరికాయి. అంతకు ముందు ఉస్తేపల్లెలో ఒక వజ్రం దొరికింది. వజ్రం దొరికిందంటే మూడో కంటికి తెలియకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందన్న భయంతో చాలా జాగ్రత్తగా ఉంటారు. మధ్యవర్తుల ద్వారా వ్యాపారులను కలిసి విక్రయిస్తుంటాయి. వజ్రాలు కొనేందుకు స్థానికంగా కూడా వ్యక్తులు ఉన్నారు.

20 ఏళ్ల క్రితం కోట్లు పలికిన పరిటాల వజ్రం

పరిటాల గ్రామంలో వజ్రాల కోసం నిత్యం వెతుకుతూ ఉంటారు. ఇంతకుముందు పరిటాలలో విలువైన వజ్రాలు ఎక్కువగా దొరికాయి. వజ్రాల వ్యాపారులు కూడా పరిటాల చుట్టూ తిరుగుతూ ఉంటారు. రెండు దశాబ్దాల క్రితం జాతీయ రహదారి విస్తరణలో భాగంగా బైపాస్ రోడ్డు నిర్మించారు. రోడ్డుకు చెరువు మట్టి తోలుతుండగా విలువైన వజ్రం దొరికింది. స్థానికంగా లక్షల్లో చేతులు మారినా చివరిగా ముంబై మార్కెట్లో కోట్లు పలికింది. అప్పట్లో వజ్రాలు వెతికేందుకు వేల జనాభా రావడంతో అదుపు చేసేందుకు పోలీసులు ఇబ్బందులు పడ్డారు. అడపాదడపా వజ్రాలు దొరుకుతూనే ఉన్నాయి. ఉదయం నుంచి రాత్రి వరకు వజ్రాల కోసం ప్రజలు అన్వేషణ చేస్తున్నారు. చందర్లపాడు మండలం గుడిమెట్ల కృష్ణాజిల్లా ఎర్రమట్టితో కూడిన మట్టి పోరంబోకు భూమి వుంది. మట్టిని తవ్వుతూ నిశ్చితంగా పరిశీలిస్తే మెరుపురాళ్లను, రంగురాళ్లను ఏరుతున్నారు. తెల్లవారుజాము వజ్రాల గాలింపులో నిమగ్నమైన ప్రజలు ఉంటారు. చీకటి పడేంత వరకు వజ్రాల కోసం ప్రజలు వెదకుతుంటారు. ఇతర ప్రాంతాలకు చెందిన కొంతమంది ఇక్కడే వంట చేసుకుంటూ ఇక్కడే గడుపుతూ ఏడాది పొడవునా రాళ్లు ఏరుతూ ఉంటారు. ఐదు నెలల క్రితం గుంటూరు జిల్లాకు చెందిన ఒకరికి ఇక్కడ విలువైన వజ్రం దొరికింది. కొన్నేళ్ల క్రితం మూడు నాలుగు వజ్రాలు దొరికాయి.

మూలన పడిన ఎన్‌ఎండిఎస్ ప్రాజెక్టు

చందర్లపాడు మండలంలో వజ్రాలు దొరకతుండటంతో నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రత్యేకంగా ఒక ప్రాజెక్టు నెలకొల్పింది. కొన్నేళ్ల క్రితం చందర్లపాడులో వజ్రాలు గుర్తించేందుకు యంత్రాలు ఏర్పాటు చేశారు. యాభై మంది ఉద్యోగులు వుండేవారు. ఈ ప్రాంతంలో మట్టిని, రాళ్ల శుద్ధి చేసేవారు. కొద్ది సంవత్సరాల తరువాత ప్రాజెక్టు మూతపడింది. ఖర్చు తప్పితే ఆశించిన విధంగా పెద్ద సంఖ్యలో వజ్రాలు లభించనందున గిట్టుబాటు కాకపోవటం యంత్రాలు ఇతర ప్రాంతాలకు తరలించారు.

పది ఉత్తమ విద్యార్థులకు పురస్కారాలు

విద్యార్థులకు పురస్కారాలు అందజేస్తున్న దృశ్యం

విజయవాడ : ఇటీవల పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన నగరంలోని మున్సిపల్ పాఠశాలల విద్యార్థులకు మానవత స్వచ్ఛంద సంస్థ విజయవాడ శాఖ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందజేశారు. స్థానిక స్వాతంత్ర్య సమర యోధుల భవనంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన ఎకెటిపి పాఠశాల విద్యార్థి ప్రణీత్ కుమార్‌కు 5 వేలు, 31 పాఠశాలల నుంచి 93 మంది విద్యార్థులకు జ్ఞాపికతో పాటు ప్రథమ స్థానం వారికి 2,000 ద్వితీయ స్థానం వారికి 1,500 తృతీయ స్థానం వారికి 1,000 చొప్పున అందజేశారు. ముఖ్య అతిథిగా మానవత సంస్థ వ్యవస్థాపకులు ఎన్.రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశ భవిత నిర్దేశకులు కావాలని సూచించారు. ముందు ఉన్న లక్ష్యాల సాధన కోసం నిరంతర కృషి, పట్టుదల అవసరం అని సూచించారు. ఉమ్మడి కృష్ణాజిల్లా చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు మాట్లాడుతూ చదువు అవసరమే కానీ చదువే ప్రధానం కాదని, డబ్బు అవసరమే కానీ డబ్బే ప్రధానం కాదని ఆ దిశగా ముందుకు సాగాలని అన్నారు. నగర అధ్యక్షులు దావులూరి సాంబశివరావు అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి పగిడి రాము, వేమూరు బాబురావు, రామనుజ రెడ్డి, యశోద తదితరులు పాల్గొన్నారు. ఆర్థిక సహకారం అందించిన సభ్యుల్ని అభినందించారు.

విద్యార్థికి అభినందన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి గ్రూప్ 465/470 పట్టణంలో మొదటి ర్యాంకును సాధించిన షేక్ అబూబకర్ సిద్దిక్ మైక్రోసాఫ్ట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జగ్గయ్యపేట ఎంఎల్‌ఎ శ్రీరాం తాతయ్య సన్మానం చేశారు. ఈ కార్య క్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతి నిధి షేక్ అన్వర్, మైక్రోసాఫ్ట్ ప్రతినిధి షేక్ అస్లాం, జామియా మసీద్ మాజీ సెక్రటరీ షేక్ జావిద్ పాల్గొన్నారు.

కార్పొరేట్లకు కట్టబెట్టడానికే మళ్లీ భూసమీకరణ

సమావేశంలో మాట్లాడుతున్న బాబురావు

ప్రజాశక్తి - తాడేపల్లి

మతోన్మాదం, కార్పొరేట్ కలిసి ఊరేగుతున్న నేటి తరుణంలో దేశానికి కమ్యూనిస్టులు అవసరమెంతో ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు ఉద్ఘాటించారు. ఆదివారం రాత్రి తాడేపల్లి మేక అమరారెడ్డి భవన్‌లో సిపిఎం పట్టణ కమిటీ సమావేశం వేముల దుర్గారావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో బాబురావు మాట్లాడుతూ కమ్యూనిస్టులు లేని దేశాన్ని ఊహించగలమా అని ప్రశ్నించారు. మతోన్మా దా బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ దేశంలో దూకుడు పెంచన్ నేపథ్యంలో కమ్యూనిస్టులు అవసరం దేశానికి పెరిగిందని విశ్లేషించారు. శవాల మీద పేలాలు ఏరుకున్నట్లు అమెరికా యుద్ధోన్మాదాన్ని ప్రోత్సహిస్తుందని విమర్శించారు. దేశంలోని బిజెపి సామ్రాజ్య వాదానికి, పెట్టుబడిదారులకు లంగిపోయే స్వభావం కలదని చెప్పారు, దేశ స్వాతంత్ర పోరాటంలో కూడా బిజెపి అదే పాత్రని దుయ్య బట్టారు. ప్రపంచవ్యాప్తంగా మాంద్యం రాజ్యమేలుతుందని చెప్పారు. పెట్టుబడిదారీ విధానాల్లో దీని పరిష్కారం లభించడం లేదని విశ్లేషించారు. రాష్ట్రంలోని కూటం ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమరావతి నిర్మాణానికి గతంలో 53 వేల ఎకరాలు భూమి సేకరించిన ప్రభుత్వం, రైతులకు ఇంతవరకు ప్లాట్లు కేటాయించలేదని తెలిపారు. మరలా ఇప్పుడు 44 వేల ఎకరాలు భూమిని సమీకరించటం అంటే కార్పొరేట్లకు భూమి కట్టబెట్టటమేనని విమర్శించారు. జులై 9వ తేదీన జరిగే కార్మిక సమ్మె జయప్రదం చేయాలని కోరారు. ప్రజల్ని ఐక్యం చేస్తే సిపిఎం బలం పెరుగు తుందని, ఎక్కడికి అక్కడ ప్రజా సమస్యలు తీసుకొని పరిష్కారం అయ్యేంతవరకు కార్యకర్తల కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ తాడేపల్లి బైపాస్ రోడ్డు వాసులు మురుగుతో సతమతమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు ప్రకటనలు మాని సమస్య పరిష్కారానికి ముందుకు రావాలని కోరారు. స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై భారాలు మోపటాన్ని ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.